# కరీంనగర్ వార్త

శనివారం 13, ఆగష్టు 2022 | 16 పేజీలు


## నిర్దేశిత సమయంలోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

- కలెక్టర్ అనురాగ్ జయంతి



2వపేజీలో...

# ఎక్కడైనా... ఎప్పుడైనా

## వాహన రిజిస్ట్రేషన్లు ఇక సులభతరం



- వాహన రిజిస్ట్రేషన్లు ఇక సులభతరం
- డిజిటల్ దిశగా రవాణాశాఖ అడుగులు
- కార్యాలయానికి రాకుండానే వాహన బదిలీలు
- టి-యాప్‌ద్వారా మరిన్ని సేవలు
- త్వరలో అందుబాటులోకి డిజిటల్ సేవలు

**కరీంనగర్ బ్యూరో ప్రభాతవార్త**

రాష్ట్ర రవాణాశాఖ డిజిటల్ దిశగా వేగంగా అడుగులు వేస్తుంది. కార్యాలయానికి రాకుండానే ఎక్కడైనా.. ఎప్పుడైనా వాహన కొనుగోళ్ల బదిలీ ప్రక్రియ జరిగేలా ఆశాఖ ఈసేవలను త్వరలో అందుబాటులోకి తేబోతుంది. ఇప్పటి వరకు వాహన యాజమాన్యం బదిలీ ప్రక్రియ మాన్యువల్ పద్ధతిలో జరుగుతుండగా వాహనదారులు సంబంధిత వెబ్‌సైట్‌లో స్లాట్ బుక్ చేసుకుని ఫీజు చెల్లించి పత్రాలతో కార్యాలయానికి వెళ్లాల్సి ఉంటుంది. ఇక నుండి వాహన యజమాని తన పేరును వేరొకరికి బదిలీ చేయాలంటే ఆన్‌లైన్‌లోనే సునాయాసంగా బదిలీ చేసేందుకు ఆన్‌లైన్‌లో ఏర్పాట్లు చేయనుంది. రవాణా శాఖ మొత్తం 59 సేవల్లో 17 సేవలను ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తెచ్చింది. అదే విధంగా యాజమాన్య బదిలీ సేవని కూడా ఆన్‌లైన్‌లో చేర్చి ఆర్టీఏ కార్యాలయాల చుట్టూ తిరిగే ఇబ్బందిని వాహనదారులకు, సిబ్బందికి పనిభారాన్ని తగ్గించనుంది. దీనికి సంబంధించిన క్షేత్రస్థాయి పరీక్షలను జరిపిన పిదప కొన్ని సాంకేతిక కారణాలతో ఆలస్యం అవతూ వస్తుందని లేదంటే ఈపాటికే అందుబాటులోకి వచ్చేదని రవాణాశాఖ అధికారులు అంటున్నారు.

2 లో..




# కాంగ్రెస్ దూకుడు

- పార్టీ శ్రేణుల్లో నయాజోష్
- పూర్వవైభవం దిశగా కాంగ్రెస్ అడుగులు
- పొన్నం పాదయాత్రతో ఊపు
- సొంత పార్టీలో అలకలు వీడితేనే విజయతీరాలు

కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవం దిశగా అడుగులు వేస్తుందా... ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రాజకీయ సమీకరణాలు మారనున్నాయా.. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ బలపడుతుందా.. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటకు చెక్ పడినట్లేనా.. కాంగ్రెస్ సీనియర్ నేత పొన్నం ప్రభాకర్ పాదయాత్రతో కాంగ్రెస్ ఊపు మీదుందా.. అంటే అవుననే సంకేతాలు వినిపిస్తున్నాయి.. తెలంగాణ రాష్ట్రంలో పాదయాత్రల సీజన్ నడుస్తోంది. అదే తరహాలో కాంగ్రెస్ దూకుడు పెంచింది. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవం దిశగా వడివడిగా అడుగులు వేస్తోంది. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పాదయాత్రతో ప్రజల్లోకి వెళ్లేందుకు ప్లాన్ చేశారు. ప్రజాసమస్యలే ఎజెండాగా.. అమలు కాని ప్రభుత్వ హామీలపై పోరాటమే లక్ష్యంగా.. కాంగ్రెస్ పునర్వైభవం దిశగా ఆయన పాదయాత్రను కొనసాగిస్తూ మరింత దూకుడు పెంచారు.

**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:**

2 లో..



## జాతీయ సమైక్యతను చాటుకునేలా
# రక్షాబంధన్

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ



16వ పేజీలో...

## చొప్పదండి సహకార సంఘానికి
# బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డు



- వెల్మమల్లారెడ్డిని అభినందించిన కేంద్రమంత్రి అమిత్‌షా

**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి మరోసారి జాతీయ స్థాయి గుర్తింపు లభించింది.

2 లో..

## మహిళా సంక్షేమమే ధ్యేయంగా
# అనేక పథకాలు

రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్

**కరీంనగర్ బ్యూరో, ప్రభాత వార్త:** ప్రపంచంలో, దేశంలో ఎక్కడలేని విధంగా మహిళల సంక్షేమం కోసం సీఎం కెసిఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ గౌరవిస్తున్నారని రాష్ట్ర బీసీ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు.

2వపేజీలో...



# కాంగ్రెస్ దూకుడు

మొదటి పేజీ తరువాయి

**ఆయన స్ఫూర్తితోనే...:** అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎంపీలకు ప్రతినిధిగా ఢిల్లీలో వ్యవహారాలను నడిపారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ఆర్ చేపట్టిన పాదయాత్ర కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చింది. వైఎస్ఆర్‌కు పొన్నం ప్రభాకర్ అత్యంత సన్నిహితుడిగా ఉండేవారు. అప్పట్లో సీనియర్ నేత స్వర్గీయ ఎంఎస్ఆర్ కూడా కరీంనగర్ ఎంపీగా పోటీ చేసేందుకు సిద్దమైన నేపథ్యంలో వైఎస్ఆర్ హామీతో ఎంపీ స్థానాన్ని పొన్నం ప్రభాకర్‌కు ఇచ్చారు. 2009లో కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడిగా పొన్నం ప్రభాకర్ ఎంపికైన విషయం తెలిసిందే.. వైఎస్ఆర్ మరణానంతరం కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి రాష్ట్రంలో విబేదాలు.. తెలంగాణ రాష్ట్ర విభజన తర్వాత అంతర్గత కుమ్ములాటలు పెరగడంతో కాంగ్రెస్ పట్టు కోల్పోయి అధికారం కూడా చేజార్చుకుంది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలోనూ ఎంపీగా ఉన్న పొన్నం ప్రభాకర్ కీలక పాత్ర పోషించారు. నియోజకవర్గంలో మంచి పట్టున్న పొన్నం .. రాబోయే ఎన్నికల్లో మరోసారి ఎంపీగా పోటీ చేసే అవకాశాలు మెండుగా ఉన్నాయని సంకేతాలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ అధిష్టానాన్ని ఒప్పించడంలో...మెప్పించడంలో పొన్నం తనదైన శైలిలో వ్యవహరిస్తుంటారు.

**సైలెన్స్ వీడి ప్రజాక్షేత్రంలోకి... :** మాస్ లీడర్‌గా పేరొందిన పొన్నం ప్రభాకర్ గత కొన్ని సంవత్సరాలుగా రాజకీయాలకు అంటీ ముట్టనట్లుగా ఉండడం చాలా మందిని ఆశ్చర్యానికి గురిచేసింది. ఆయన అనుచరులు, అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు పొన్నం సైలెన్స్‌తో అయోమయంలో పడిపోయారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం నుంచి గర్జించిన పొన్నం ప్రభాకర్ ఆ తర్వాత కొంతకాలం నుంచి సైలెంట్ అయిపోయారు. రాజకీయాల్లో చాలా తక్కువగా కనిపించారు. అసలు పార్టీలో ఉన్నారా? లేరా? రాజకీయాల్లో వర్గాల్లో చర్చకు దారితీసింది. దానికి కారణాలేమైనప్పటికీ పొన్నం సైలెన్స్ వీడి ప్రజాక్షేత్రంలోకి రావడం కార్యకర్తల్లో మరింత జోష్‌ను పెంచింది. ప్రజాక్షేత్రంలో తనదైన శైలిలో దూసుకుపోయేందుకు పక్కా మాస్టర్‌ప్లాన్‌తో రంగంలోకి దిగారు. చేయి గుర్తుకు పూర్వ వైభవం తెచ్చేందుకు , నియోజకవర్గంలో పట్టు బిగించేందుకు వివిధ కార్యక్రమాలకు ప్రణాళిక రచించారు. అందులో భాగంగానే రాజన్నసిరిసిల్ల జిల్లా గంభీరావుపేట నుంచి హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండల కేంద్రం వరకు 125 కిలోమీటర్ల పాదయాత్రను పొన్నం ప్రారంభించారు.





ఇప్పటికే నాలుగు రోజుల పాటు సాగిన ఆయన పాదయాత్ర 7 శాసనసభ నియోజకవర్గాలు, 14 మండలాలు, 70 గ్రామాల మీదుగా సాగనుంది. ఈ నెల 18న ఎల్కతుర్తి మండల కేంద్రంలో పాదయాత్రను ముగించనున్నారు.

**మాటల తూటాలు..:** బిజెపి, టిఆర్ఎస్ పార్టీల ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు, వైఫల్యాలపై పొన్నం పాదయాత్రలో మాటల, తూటాలు పేల్చుతున్నారు. స్వాతంత్ర్యానికి ముందు ప్రాణాలు సైతం త్యాగం చేసిన చరిత్ర కేవలం కాంగ్రెస్ నాయకులకే ఉందన్నారు. అయితే కేవలం బిజెపి మాత్రమే దేశాన్ని కాపాడిందనే తరహాలో గతాన్ని విస్మరించి నవ తరానికి అబద్దాలను చెబుతున్నారంటూ విమర్శలు చేస్తున్నారు.ఎనిమిదేళ్ల బిజెపి పాలనలో నిరుద్యోగ సమస్య ఎక్కువైందని.. ధరలు కూడా విపరీతంగా పెరగడంతో సామాన్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక కరీంనగర్ ఎంపిగా ఎన్నికైన బండి సంజయ్ మాటల్లో ఉన్న దూకుడు చేతల్లో కనిపించడం లేదని విమర్శించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం మిడ్‌మానేరు, గౌరవెల్లి గండిపల్లి ప్రాజెక్టు భూనిర్వాసితులకు న్యాయం చేయడం లేదని ప్రశ్నిస్తున్నారు. ప్రాజెక్టుల నిర్మాణాల పేరుతో వేల కోట్ల ఆస్తులను టిఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రి కెసిఆర్ వెనకేసుకుంటుందని ఆరోపించారు. కథలాపూర్, మేడిపల్లి మండలాల వర ప్రదాయని కలికోట, సీతమ్మ ప్రాజెక్టు కుడి ఎడమ కాల్వ పనులు ఇప్పటివరకు ఎందుకు ప్రారంభించలేదని మండిపడుతున్నారు. వేములవాడ, కొండగట్టు పుణ్యక్షేత్రాల అభివృద్ధిని విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సిరిసిల్లలో టెక్స్‌టైల్ రంగాన్ని మంత్రి కెటిఆర్ పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. చేనేత బీమా కాకుండా నేతన్నలను బ్రతికించాలని కోరుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని దుస్థితి నెలకొందని, అప్పుల తెలంగాణగా మార్చారని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టి టిఆర్ఎస్, బిజెపిలకు బుద్ధి చెబుతా యంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే తెలంగాణ ప్రజలు ఆకాంక్షలు నెరవేరుతాయంటున్నారు.

## ఎక్కడైనా... ఎప్పుడైనా

మొదటి పేజీ తరువాయి

ఆర్టీఏ సేవల్లో ఎంతో ముఖ్యమైన విషయం యాజమాన్య బదిలీ. ఇది కీలకమైనది. తగిన జాగ్రత్తలు తీసుకోకుండా ఈ ప్రక్రియ అమలైందంటే దుర్వినియోగం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్న అంశం ఈ యాజమాన్య బదిలీ ప్రక్రియ. ఎంతో కీలకమైన ఈ సేవను ఆర్టీఏ ఆన్‌లైన్‌లో ఏర్పాటు చేయటమే సాహసం అనుకుంటుంటే దాన్ని ఎక్కడైనా, ఎప్పుడైనా అనే పద్ధతిలో టీ-యాప్ ఫోలియో ద్వారా అందించనుండటం గమనార్హం. ఆన్‌లైన్‌లో ఈ సేవ అందుబాటులోకి వస్తే వాహనాన్ని వేరొకరికి అమ్మే వ్యక్తి, కొనుక్కునే వ్యక్తి ఇద్దరూ కార్యాలయానికి రాకుండానే వాహన బదిలీని చేసుకోవచ్చు. దీనికి మొదట వాహనాన్ని అమ్మిన వ్యక్తి టీ-యాప్ ఫోలియోలోకి వెళ్లి వాహన యాజమాన్య బదిలీ అనే సేవను సెలక్ట్ చేసి వాహన నెంబర్, అతని వివరాలతో పాటు ఎవరికైతే అమ్ముతున్నాడో వాహనం కొనుక్కునే వారి పేరు, చిరునామా ఎంటర్ చేయాలి. అనంతరం అమ్మినవ్యక్తి సెల్ఫీ ఫొటో ద్వారా సర్వర్‌లోని అతని వివరాలతో సరిపోల్చి చూసుకుంటారు. అంతా కరెక్ట్‌గా ఉంటే ఐడీ నెంబర్ జనరేట్ అవుతుంది. ఆ ఐడీ నెంబర్‌ను కొనుగోలుదారుడికి ఇవ్వాలి. కొనుగోలుదారుడు టీ-యాప్‌లోకి వెళ్లి ట్రాన్స్‌ఫర్ ఆఫ్ ఓనర్‌షిప్ సర్వీస్‌ను క్లిక్ చేయడంతో అప్పటికే జనరేట్ చేసిన నెంబర్‌ను నమోదు చేయాలి. ఆ తర్వాత బండి కొంటున్న వ్యక్తికి సంబంధించిన డ్రైవింగ్ లైసెన్స్, ఎల్ఎల్ఆర్, ఆర్సీ వివరాలను పొందుపరచాలి లేని పక్షంలో ఆధార్ వివరాలు ఇవ్వాలి. అనంతరం ఆర్సీ, ఇన్సూరెన్స్, పొల్యూషన్, చిరునామా వివరాల తర్వాత ఫీజు చెల్లించమంటుంది. అనంతరం కొనుగోలు దారుడి వివరాలు ఆర్టీఏ కార్యాలయానికి చేరుతాయి. అక్కడి అధికారులు ఆన్‌లైన్‌లో కొనుగోలుదారుడి, విక్రయదారుడి వివరాలను సరిపోల్చుకుని వారం, పదిరోజుల్లో ఒరిజినల్ ఆర్సీ కార్డును ఇంటికి పోస్ట్ ద్వారా పంపిస్తారు. ప్రస్తుతం ఫైనాన్స్ లేని వాహనాలకే పరిమితం చేస్తున్నారు. ఫైనాన్స్ వాహనాలకు నో అబ్జెక్షన్ పత్రాలను అడిగే ప్రక్రియను పొందుపరిచిన అనంతరం వాటికి కూడా ఈ సేవను అందించనున్నారు.

## రక్షాబంధన్ కార్యక్రమం పురస్కరించుకొని వృక్షబంధన్ కార్యక్రమం

**జిల్లాలో 90 శాతం టేకు చెట్లు ఉండటం అదృష్టం**

**మానవ మనుగడకు చెట్లు ప్రాణాధారం**

**ఎక్కడా లేని విదంగా రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా వృక్షబంధన్ కార్యక్రమం**

**జెడ్పిచైర్ పర్సన్ దావ వసంత, కలెక్టర్ రవి**

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త**

మానవ మనుగడకు చెట్లు ప్రాణాధారమని, జగిత్యాల జిల్లాలో 90 శాతం టేకు చెట్లు ఉండటం అదృష్టమని జెడ్పిచైర్ పర్సన్ దావ వసంత అన్నారు.



శుక్రవారం సారంగాపూర్ మండలం లక్ష్మీదేవ్‌పల్లి గ్రామంలో స్వతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకల్లో బాగంగా రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జగిత్యాల జడ్పిచైర్ పర్సన్ దావ వసంత, జిల్లా కలెక్టర్ జి. రవి, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ , జిల్లా ఎస్పీ సింధు శర్మలు మాట్లాడుతూ వృక్షాబంధన్ అనే కొత్త కార్యక్రమం ఏ రాష్ట్రంలో లేని విదంగా తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల జిల్లాలో,జిల్లా అటవి శాఖ ఆద ్వర్యంలో లాంఛనంగా ప్రారంభించడం చాలా గొప్ప విషయమని ఆమె తెలిపారు.వృక్షాబంధన్ మొదటగా ఛతీస్‌ఘడ్ రాష్ట్రం రాయ్‌పూర్ జిల్లాలో సునితా యాదవ్ అనే ఎన్‌జివో ఆదివాసిలతో చెట్లకు రాఖీ కట్టించడం జరిగిందన్నారు. చెట్లు నిరుపించుకోవాడానికి గ్రామ వాసులంత ప్రముఖ పాత్ర వహించాలని మిగత చోట్ల కూడా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను కోరారు. ర్యక్రమంలో అటవి శాఖ అధికారి వెంకటేశ్వర్ రావు, ఎస్సి కార్పోరేషన్ ఈడి అక్ష్మినారాయణ, ఎంపిపి కోల జమున, జడ్పిటిసి మనోహర్ రెడ్డి, సర్పంచ్ గుర్రాల రాజేందర్ రెడ్డి, వైస్ ఎంపిపి సురెందర్, రైతు బందు మండల కన్వీనర్ కోల శ్రీనివాస్, ప్యాక్స చైర్మన్ నరసింహ రెడ్డి, మండ కో అప్సన్ సబ్యులు అమీర్, ప్రదాన కార్యదర్శి శేఖర్ గౌడ్, యూత్ అధ్యక్షులు మదన్, ప్రజా ప్రతినిదులు అధికారులు పాల్గొన్నారు.

## నిర్ధేశిత సమయంలోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



**సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 12, ప్రభాతవార్త:** జిల్లాలో నిర్మాణంలో ఉన్న అభివృద్ధి పనులను నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ మీటింగ్ హాల్‌లో సంబందిత శాఖ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఎస్సీ వసతి గృహాల నవీకరణ, గంభీరావుపేటలో భవిత సెంటర్, ఉప ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడి కేంద్రాల నిర్మాణం, ఎల్లారెడ్డిపేటలో వృద్దుల డే కేర్ కేంద్రం, డబుల్ బెడ్ రూం ఇండ్ల కాలనీలో మౌళిక సదుపాయాలు తదితర అంశాల పురోగతిపై జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో చర్చించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణ పనులు వేగవంతం చేసి సాద్యమైనంత త్వరగా పూర్తి చేయాలని అదికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాదికారి డాక్టర్ సుమన్‌మోహన్ రావు, డిడబ్ల్యూఓ లక్ష్మీరాజం, ఎల్లారెడ్డిపేట ఎంపిడిఓ చిరంజీవి, పంచాయితీ రాజ్ ఈఈ తదితరలు పాల్గొన్నారు.

## మహిళా సంక్షేమమే ధ్యేయంగా అనేక పథకాలు

మొదటి పేజీ తరువాయి



శుక్రవారం తెలంగాణ చౌక్‌లో మహిళా కార్పోరేటర్లు సిఎం కెసిఆర్ కటౌట్‌కు రాఖీలు కట్టిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా మంత్రి తెలంగాణ ఆడబిడ్డలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఎక్కడ స్త్రీలు గౌరవించబడుతారో అక్కడ దేవతలు నాట్యం చేస్తారని పురాణాలు చెబుతున్నాయని, సీఎం కెసిఆర్ పాలనలో దేశంలో ఎక్కడా లేని విధంగా మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. ఆసరా పించన్లు, వితంతు పించన్లు, కెసిఆర్ కి, కల్యాణ లక్ష్మి అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దేనన్నారు. సీఎంను తోబుట్టువుగా బావించి తెలంగాణ మహిళలు రాఖీలు కడున్నారని అన్నారు. మంత్రి అంతకు ముందు వజ్రోత్సవాల్లో భాగంగా కరీంనగర్ పట్టణంలోని శ్రీహరినగర్‌లో ఇంటింటికీ జాతీయ పతాకాలు పంపిణీ చేసి హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో నగర మేయర్ వై.సునీల్‌రావు, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి హరిశంకర్, కార్పోరేటర్లు , మహిళా సంఘాల సభ్యులు తదితరులున్నారు.

## చొప్పదండి సహకార సంఘానికి బెస్ట్ ఫర్‌ఫామెన్స్ అవార్డు

మొదటి పేజీ తరువాయి

ఢిల్లీలో జాతీయ గ్రామీణ సహకార బ్యాంకుల, సహకార సంఘాల సమావేశాన్ని కొండూరు రవీందర్‌రావు అధ్యక్షతన నిర్వహించగా కేంద్రమంత్రి అమిత్‌షా ముఖ్య అథితిగా హాజరైయ్యారు. చొప్పదండి సహకార సంఘం రైతులకు అందించే రుణాల సదుపాయం రికవరి వందశాతం చెపట్టడం గత 20 సంవత్సరాలుగా రైతులకు విశిష్ట సేవలను అందిస్తున్నందుకు గాను చొప్పదండి సహకార సంఘాన్ని బెస్ట్ ఫర్‌ఫార్‌మెన్స్ అవార్డుకు ఎంపిక చేయగా ఈఆవార్డును ఢిల్లీలో చొప్పదండి సింగిల్ విండో చైర్మెన్ వెల్మ మల్లారెడ్డికి ముఖ్య కార్యనిర్వహణాధికారి అధికారి కల్లెం తిరుపతిరెడ్డిలకు కేంద్రమంత్రి అమిత్‌షా అందజేశారు. వెల్మ మాల్లారెడ్డిని కేంద్రమంత్రి అమిత్‌షా ప్రత్యేకంగా అభినందించారు. జాతీయ స్థాయిలో గుర్తింపును తీసుకురావడం హర్షనియమని అన్నారు. ఈసందర్బంగా సింగిల్ విండో చైర్మెన్ వెల్మ మల్లారెడ్డి మాట్లాడుతూ సహకార సంఘం సిబ్బంది రైతుల సహకారంతో విజయం సాధించమని అన్నారు. రైతులందరూ సకాలంలో రుణాలు చెల్లించడం వల్లె విజయానికి చేరువయ్యామని తెలిపారు. చొప్పదండి సహకార సంఘాన్ని జాతీయ స్థాయిలో నిలిపినందుకు వెల్మ మల్లారెడ్డి అందరికి కృతజ్ఞతలు తెలిపారు.



# పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా రాఖీ పౌర్ణమి, జంధ్యాల పౌర్ణమి

## -అనవాయితీగా..జంధ్యాలు ధరించిన పద్మశాలీలు

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**

పట్టణంలోని మార్కండేయ మందిరంలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి పండుగ, జంధ్యాల పౌర్ణమి పండుగ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి కుల బాంధవులు జంధ్యాల పండుగను మార్కండేయుడి శోభా యాత్ర మార్కండేయ మందిరం నుండి ఓంకారేశ్వర మందిరం వరకు వెళ్ళి అక్కడ శివాలయంలో ప్రత్యేక పూజలు చేసి తిరిగి మార్కండేయ మందిరం ఆవరణ వరకు శోభయాత్ర నిర్వహించారు. కాగా సంఘ అధ్యక్షుడు ద్యావనపల్లి రాజారాం మాట్లాడుతూ మార్కండేయ మందిరంలో పట్టణ పద్మశాలీ కుల బాంధవులకు రాఖీ పౌర్ణమి రోజున సాముహికంగా జంధ్యాలు ధరించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర తెలంగాణ ప్రభుత్వం పద్మశాలిలలు వివిధ రంగాలలో వ్యాపారం చేసుకుని రాణించేందుకు ప్రత్యేక నిధులు కేటాయించి వ్యాపార రంగంలో



అదుకోవాలన్నారు. అనంతరం ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన పద్మశాలికి చెందిన విద్యార్థులను ప్రోత్సాహక బహుమతులు అందించి శాలువలతో సన్మానించారు. పద్మశాలి పట్టణాధ్యక్షుడు ద్యావనపల్లి రాజారాం, భీమనాతి సత్యనారాయణ, బేతు భాస్కర్, సాంబారి ప్రభాకర్, గుంటుక విష్ణు, రాయికల్ కమీషనర్ గంగుల సంతోష్‌కుమార్, వేముల కిషన్, గుంటుక అంజయ్య, అన్నం నాగరాజు, సంకు ఆనంద్, ఆడెపు శివాజీ, సాంబారి శ్రీనివాస్, బోగ వేణుగోపాల్, జిల్లా వెంకటేశ్వర్లు, మానాల రాజారాం, మధుసూదన్, ద్యావనపల్లి గణేష్, మురళి, కుల బాంధవులు పాల్గొన్నారు.

**20వ వార్డులో...**

పట్టణంలోని 20వ వార్డులో పద్మశాలీ సేవా సంఘం ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి, జంధ్యాల పౌర్ణమి పండుగ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమాన్ని సంఘ గౌరవ అధ్యక్షుడు వడ్డేపల్లి శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కాగా సంఘ అధ్యక్షుడు గుంటుక సదాశివ ఆధ్వర్యంలో మొదటగా అష్టోత్తర శతనామావళి పూజ అర్చన జరిగింది. ఈ సందర్భంగా పలువురు రాఖీ పౌర్ణమి, జంధ్యాల పౌర్ణమి పండుగల గురించి పలు విషయాలను వివరించారు. పద్మశాలి కులా బాంధవులు రాఖీలు, యజ్ఞోపవితం ధరించి భగవాన్ నామ సంకీర్తన చేశారు. చివరగా శ్రీ మార్కండేయ స్వామికి హారతి సమర్పించి భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు రామకృష్ణ, ప్రతాప్, చంద్రకాంత్, తులసీరామ్, శ్రీహరి, నరేంధర్, సంపత్, శ్రీధర్, సురేష్, సత్య నారాయణ, రవీంధర్, నర్సయ్య, పాల్గొన్నారు.

## మక్కా మజీద్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాల పంపిణీ

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**

పట్టణంలోని మక్కా మజీద్ కమిటి ఆధ్వర్యంలో జాతీయ పతకాలను కమిటి అధ్యక్షుడు మహ్మద్ షకీర్ 400మంది ముస్లిం సోదరులకు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ పతాకాన్ని ప్రతి వార్డులో ఇంటిపై, గ్రామ గ్రామాన, పట్టణాలలో, రాష్ట్రంలో, దేశంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి భారతదేశ ఐక్యతను చాటిచెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీం, రైస్, నదీమ్, అసిఫ్, సాదుల్లా, లహిద్, మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్‌లో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**



డివిజన్ కేంద్రంతో పాటు డివిజన్‌లోని మల్లాపూర్, ఇబ్రహీం పట్నం గ్రామాలలో అన్నా చెల్లెల్ల, అక్కా తమ్ముళ్ళ అప్యాయత, అను రాగాలకు ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అక్క చెల్లెల్లు తమ అన్నదమ్ముల్లకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. కాగా అన్నకు గానీ, తమ్ముడికి గనాఉ ప్రేమ సూచికంగా సోదరి కట్టే రాఖీ అని పిలిచే ఒక పట్టిని కట్టడం ఈ పండుగ ప్రధాన విశేషం. కాగా పౌర్ణమిని పురష్కరించుకుని భక్తులు ఉదయం వేళల్లో ఆలయాలకు వెళ్ళి ప్రత్యేక పూజలు జరిపి ఆశీస్సులు తీసుకున్నారు. కాగా ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రైవేట్ కార్యాలయాల్లో, వ్యాపార సంస్థల్లో సిబ్బంది రాఖీ కట్టి తమ అనుబంధాన్ని చాటుకున్నారు

## ఏకరూప దుస్తులు పంపిణీ చేసిన జడ్పి వైస్ చైర్మన్ సిద్దం వేణు

**ప్రభాత వార్త ఇల్లంతకుంట**



ఇల్లంతకుట మడలక్రేంద్రములోని గురుకుల పాఠశాల కస్తూర్బా పాఠశాలలో సందర్శించి రాఖీ పండగను పాఠశాల విద్యార్ధినిలతో జరుపుకోని కస్తూర్బా పాఠశాలలో ఏకరూ దుస్తులు పంపిణీ చెసారు ఈ క్రార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజన్న సిరిసిల్ల జిల్ల జెడ్పి వైస్ చెర్మెన్ సిద్దం వేణు పాల్గోని మహిళా ప్రజా ప్రతినిధులకు విద్యార్ధినిలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో జేడ్పి వైస్ చైర్మన్ సిద్దం వేణు మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి సంజీవ్ సర్పంచ్ కునబోయినా బాగ్యలక్ష్మి బలరాజు ఎక్స్.ఎంపిపి గుడిసె ఐలయ్య ఉడుతల వెంకటేశం కేవిన్ రెడ్డి సలీం రఘు నూతన్ ఉస్మాన్ బాస్కర్ హరీష్ తదితరులు పాల్గోన్నారు

## జగ్గాసాగర్‌ను నూతన మండలంగా ప్రకటించాలని రిలే నిరహార దీక్ష

**మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :**



మండలంలోని జగ్గాసాగర్ గ్రామాన్ని నూతన మండలంగా ప్రభుత్వం ప్రకటించాలని కోరుతూ గ్రామ పంచాయితీ ముందర గ్రామస్థులు రిలే నిరహార దీక్ష చేపట్టారు. జగ్గాసాగర్ గ్రామంను మండలంగా ప్రకటించాలని నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగ్గాసాగర్ గ్రామానికి అనుకుని ఉన్న చుట్టుపక్కల గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, గ్రామాభివృద్ధి కమిటీలు ఏకగ్రీవంగా తీర్మానం చేశారాని అన్ని గ్రామాలకు అందుబాటులో ఉన్న జగ్గాసాగర్‌ని మండలంగా ప్రకటించాలని ప్రభుత్వంను కోరారు.

## రాఖీతో నీకు నేను రక్ష, నాకు నువ్వు రక్షా



**చిగురుమామిడి, ప్రభాతవార్త**

రక్షా బంధన్, రాఖీ పూర్ణిమ వేడుకలు శుక్రవారం రోజున చిగురు మామిడి మండలంలోని వివిధ గ్రామాల్లో ఘనంగా జరిగాయి. రాఖీతో నేను నీకు రక్ష, నాకు నువ్వు రక్షా అంటూ సోదర, సోదరీమణలు తమ ప్రేమను చాటి అనుబంధాలను పంచుకున్నారు. తమ అన్న బైక్ నడిపేటప్పుడు జాగ్రత్తగా నడపాలని సూచిస్తూ రాఖీతో బాటుగా హెల్మెట్‌లను బహుమతులుగా అందజేశారు. గత రెండు సంవత్సరాలు కరోనా ఎఫెక్టుతో దూరమైన రాఖీ పండుగ సంబరాలు ఈసారి ఘనంగా జరుపుకున్నారు.

## పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్‌లకు దరఖాస్తుల ఆహ్వానం

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**

పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో చదువులు చదువుతున్న అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బిసి, ఈబిసి, వికలాంగులు, మైనారిటీ విద్యార్థినీ, విద్యార్థులు 2022-23 విద్యా సంవత్సరం పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్‌లకు ఈ నెల 15 నుంచి అక్టోబర్ 15 వరకు దరఖాస్తు చేసుకోవచ్చనిజిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం.నాగైలేశ్వర్ తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులు అందరూ ఈ పాస్ వెబ్ సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని, లోకల్ విద్యార్థులకు మాత్రమే ఈ అవకాశం ఉందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్స్, తమ కళాశాలలోని విద్యార్థినీ, విద్యార్థులందరూ స్కాలర్ షిప్‌లు పొందేందుకు దరఖాస్తు చేసుకునేందుకు ప్రోత్సహించాలని సూచించారు.

## మంథనిలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**మంథని - ప్రభాతవార్త**



రాఖీపౌర్ణమిని పురస్కరించుకుని మంథని పట్టణంలో శుక్రవారం ఘనంగా వేడుకలను నిర్వ హించుకునా న్రు. ఆడబిడ్డలు తమ సోదరులకు రాఖీ కట్టి తమ సోదరభావాన్ని వ్యక్తం చేశారు. ఉదయం నుండి మహిళలలు వారి సోదరులకు రాఖీలు కట్టడటానికి ఉత్సాహంగా దుకాణాల్లో రాఖీలు కొనుగోలు చేశారు. అదేవిధంగా సోదరుల వద్దకు వెళ్లటానికి గాను మహిళలతో బస్టాండ్ నిండిపోయింది. ఆర్టీసీ అధికారులు అదనపు బసు స్లు వివిధ రూట్లలో నడిపించకపోవటంతో కొంత ఇబ్బంది పడ్డారు. ఇదిలా ఉండగా మాజీ మం త్రి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు మంథని కాంగ్రెస్ మహిళా నాయకులు రాఖీలు కట్టారు, వీరిలో కౌన్సిలర్ పెండ్రు రమ, మాజీ జడ్పీటీసీ మూల సరోజన, మార్కా నిహారిక, బండారి అనిత, అరెల్లి లావణ్యతో పాటు పలువురు రాఖీలు కట్టారు. అదేవిధంగా ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుపైన ఉన్న అభిమానంతో చిన్నారి డింపు స ్వయంగా శ్రీధర్‌బాబుకు రాఖీ కట్టడటంతో ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ రాఖీ పండుగ అన్నాచెల్లెల్లు, అక్కా తమ్ముళ్ల మధ్య మరింత అనుబంధాన్ని పెంచుతుందన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**మంథని - ప్రభాతవార్త**

రెండవ శనివారాన్ని పురస్కరించుకుని మంథని మండలంలో నేడు మంథని, గుంజపడుగు, నాగారం విద్యుత్ విదు ్యత్ ఉపకేంద్రంలో మరమ్మత్తులు చేపట్టనున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మంథని ఏఇ మల్లయ్య తెలిపారు. ఉదయం 6గంటల నుండి 10గంటల వరకు విదు ్యత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## మంథని ఎంఇవోపై విచారణకు డిఇవోకు ఫిర్యాదు

**మంథని రూరల్ - ప్రభాతవార్త**

మంథని మండల విద్యాధికారి దాసరి లక్ష్మి ఉపాధ్యాయుల విషయంలో కక్షసాధింపు చర్యలతో పాటు అసంబద్దంగా అక్రమ సర్దుబాట్లపైనన విచారణ చేపట్టాలని కోరుతూ సెంకడరీ గ్రేడ్ టీచర్ స్ యూనియన్ పెద్దపల్లి జిల్లా శాఖ అధ్యక్షుడు భైరెడ్డి శ్రీధర్‌రెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేశారు. దాసరి లక్ష్మి మంథని మండల విదా ్యధికారిగా ఛార్జీ తీసుకున ్న నాటినుండి మండలంలోని ఉపాధ్యాయులను ఎన్నో అవమానాలకు ఆందోళనకు గురిచేసిందన్నారు. అంతేకాకుండా మండల విద్యావనరుల కేంద్రాని మంజూరైన నిధులతోపాటు ఇంఛార్జి ఎంఇవో ప్రధానోపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న జడ్పీ హెచ్ఎస్ బాలికల పాఠశాలకు మంజూరైన నిదుల వినియోగంపైన అదేవిధంగా విద్యార్థులకు అందజేయాల్సి న పాఠ్యపుస్తకాల పంపిణీలో భద్రపర్చటంలో నిర్లక్ష ్యంగా వ్యవహరించటంపైన జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేసినట్లు శ్రీధర్‌రెడ్డి తెలిపారు. అదేవిధంగా మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులపైన వ్యక్తిగత కక్షలు పెంచుకుని వారిని వేధింపులకు గురిచేయటంపైన సమ గ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## వజ్రోత్సవ తిరంగా ర్యాలీ

**మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :**



మెట్‌పల్లి అభివృద్ధి, నియోజకవర్గ సాధన కమిటి ఆధ్వర్యంలో భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ తిరంగా ర్యాలీ నేడు ఉదయం 10గం.లకు భూలక్ష్మి దేవాలయం ప్రాంగణం (చావిడి) నుండి ప్రారంభమవుతుందని సాధన కమిటి అధ్యక్షుడు తోకల సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను, నాటి ఉద్యమ స్ఫూర్తిని ప్రజలందరకు తెలియజేయాలనే సంకల్పంతో ఇట్టి ర్యాలీని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ ర్యాలీలో అన్ని యువజన సంఘాలు, స్వచ్ఛంధ సంస్థలు, కుల సంఘాల నాయకులు పార్టీలకు అతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాధన కమిటి నాయకులు తోకల సత్యనారాయణ, గుంటుక సదాశివ్, నాంపల్లి గట్టయ్య, గుంటుక గంగాధర్, దేశ్‌రాజ్, దేవలింగం, పాల్గొన్నారు.

## శిశువుకు ముర్రుపాలు అత్యంత ఆరోగ్యకరం

### తల్లి పాల వారోత్సవాల్లో పాల్గొన్న ఎంపిపి

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ శాఖ ఆధ్వర్యంలో గురువారం రోజున తల్లి పాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ గర్భిణీలు గర్భం ధరించినప్పటి నుండి తగిన పోషకాలు పుష్కలంగా ఉన్న పదార్థాలను తీసుకోవాలని, నాచురల్‌గా దొరికే పండ్లను ఎక్కువగా తీసుకోవాలన్నారు. బాలింతలకు తల్లి పాల ప్రాముఖ్యతను వివరించి, శిశువు జన్మించిన వెంటనే తల్లి ముర్రుపాలు త్రాగించడం వలన శిశువుకు రోగనిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. గర్భిణీలకు అన్ని రకాలైన ఆరోగ్య పరీక్షలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని మెడికల్ ఆఫీసర్ డా: నాగశేఖర్ అన్నారు. అన్నప్రాసన, అక్షరాభ్యాసం, రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై దాస సుధాకర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఇందిరా, సర్పంచ్ బెజ్జంకి లక్ష్మన్, మెడికల్ సిబ్బంది హాజీబాబా, పంచాయితీ కార్యదర్శి వెంకటరమణ, అంగన్‌వాడీ టీచర్లు ధనలక్ష్మి, సంపూర్ణ, అనురాధ, ఇందిర, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆప్యాయత ప్రేమ అంటే రాఖీ పండుగ

### జేడ్పి వైస్ చైర్మన్ సిద్దం వేణు

ప్రభాత వార్త ఇల్లంతకుంట



ఇల్లంతకుట మండలములోని పోత్తురు గ్రామంలోని రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పి చైర్మన్ సిద్దం వేణు .అన్న పోత్తురు గ్రామ సర్పంచ్ సిద్దంశ్రీనివాస్ కు ఈ రోజు రాఖీ పండుగ సందర్భంగా వారి అక్కలు భారతి జ్యోతి లు రాఖీలు కట్టరు.మన సాంప్రదాయం మన విలువలు బాగున్నాయి అంటే మన సాంస్కృతి మాత్రమె జీవితంలో అమ్మ నాన్న తరువాత మల్లీ అంతా ప్రేమానురాగాలు ఆత్మీయతను చాటిచెపెదే మన తోబుట్టువులు అన్నారు

## మండలంలో నాల్గవ రోజు ఆజాది కా గౌరవ్ పాదయాత్ర

ముత్తారం, ప్రభాతవార్త.



మండలంలో కాంగ్రెస్ మండల శాఖ ఆధ్వర్యంలో నాల్గవ రోజు ఆజాది కా గౌరవ్ పాదయాత్ర శుక్రవారం కొనజాగింది. మచ్చుపేట గ్రామంలో ఈ పాదయాత్రను మండల కాంగ్రెస్ నాయకులు కొనసాగించారు. మాజీ జడ్పిటిసి , జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ బాలాజీ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తిని నింపడమే కాంగ్రెస్ ఆజాది కా గౌరవ్ పాదయాత్ర లక్ష్యమని అన్నారు. ఈ పాదయాత్రలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బియ్యాని శివ కుమార్, ముత్తారం సర్పంచ్ తూటి రజిత రఫీ, సీనియర్ నాయకులు బొడ్డు రవి, దుండె రాజేశం, సుంచు లింగయ్య, తాళ్లపల్లి కుమారస్వామి, దుండె రాజేందర్, నగునూరి మల్లయ్య, యువజన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కలవేన దేవరాజు, కోల విజయ్, వార్డు సభ్యులు దొంతుల రాకేష్, మడ్డి రాజు, జిట్టవేన రాకేష్, కార్యకర్తలు పులిపాక రమేష్, వంగ శ్రీనివాస్, బగ్గని అవినాష్, వైద్య హరీష్ తదితరులున్నారు.

## టిఆర్ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో రక్షబంధన్ కార్యక్రమం

సైదాపూర్, ప్రభాత వార్త:

మన సాంప్రదాయాలకు, సంస్కృతులకు అద్దం పడుతూ తోబుట్టువుల మధ్య అన్యోన్యత బంధాన్ని మరింత పెంచేదే రక్షాబంధన్ మహోత్సవం. సోదర, సోదరి బంధానికి ప్రతీకగా ఈ పర్వదినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. సైదాపూర్ మండల టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోదరీ మణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.... తెలంగాణ సిఎం కేసీఆర్ నేతృత్వంలో కొనసాగుతున్న సంక్షేమ పాలనలో మహిళలకు అనేక పథకాల ద్వారా పెద్దపీట వేశారన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, కేసీఆర్ కిట్, ఒంటరి మహిళ, ఆసరా పెంఛన్ల వంటి అద్భుతమైన సంక్షేమ పథకాలతో పాటు



మహిళలకు రక్షణ వలయంగా షీ టీమ్స్‌ను ప్రవేశపెట్టి నారీ లోకానికి రక్షణను అందిస్తున్న తెలంగాణ ప్రభుత్వంలో ఆనందోత్సహాల మధ్య సైదాపూర్ మండల కేంద్రంలోని కొత్తబస్‌స్టాండ్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సారా బుడ్డ ప్రభాకర్ రెడ్డి, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సోమరపు రాజయ్య, పిఏసిఎస్ అధ్యక్షులు బిల్లా వెంకట్ రెడ్డి, సర్పంచులు కొండ గణేష్, రేగుల సుమలత అశోక్, గుండేటి సునీత రాణి, ఎంపిటిసి తోంట ఓదెలు, టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సిహెచ్ రాజేశ్వర్ రెడ్డి, టిఆర్ఎస్ మండల మహిళ అధ్యక్షురాలు ఓరుగంటి దేవేంద్ర, దొనికేన సులోచన, లావణ్య, కర్ణ, సింగిల్‌విండో డైరెక్టర్ బోమగని రాజు, గ్రామ అధ్యక్షులు పూసల ఆంజనేయులు, వార్డు సభ్యులు అనిల్, సీనియర్ నాయకులు రవీందర్ గౌడ్, ప్రవీణ్, బత్తుల లక్ష్మినారాయణ, విద్వాన్ రెడ్డి, నరసింహా చారి, రవీందర్, కొమురయ్య, కొడం సురేష్, అఖిల్, మహిళ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## త్రివర్ణ జాతియ జెండాలతో బైక్ ర్యాలీ చేసిన బీజేపీ నాయకులు

ప్రభాత వార్త ఇల్లంతకుంట



ఇల్లంతకుట మడలకేంద్రంలో అజాది కా అమృత్ మహోత్సవ్ లో భాగంగా జాతీయ జండాలతో బైక్ ర్యాలీ. బీజేపీ మండల అధ్యక్షుడు బెంద్రం తిరుపతి రెడ్డి మాట్లాడుతూ దేశం అంతటా అజాది కా అమృత్ మహోత్సవాలు ఘనంగా నిర్వహించాలని బీజేపీ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడి ఆదేశాలతో జాతీయ సమాఖ్యత భావాలను దేశంలో పెంపోందిచేందుకు పలు కార్యక్రామలాకు శ్రీకారం చుట్టి. అందులో భాగంగా త్రివర్ణ జెండాలతో మండలం అంతా బైకు ర్యాలి చేసి ప్రజలో ఉత్సహన్ని కలిగిస్తూ ప్రతి ఒక్కరిని భాగసామ్యం చేసేందుకు దేశం నలుమూలలోని అన్నీ గ్రామలలో కూడా జాతీయ జెండాలతో పండగా వతావరణన్ని కలిపించారన్నారు ఈ ర్యాలీలో బోల్లారం ప్రసన్న చుక్క రమేష్ వజ్జపెల్లి శ్రీకాంత్ గుంటి మహేష్ బత్తిని స్వామి బండరి రాజు సూదుల కిషన్ మామిడి హరిష్ బోలం దనంజయ్ కాసుపాక కాషన్ భూమల్లప్రశంత్ అంతటి వేణు సమ్మట సంపత్ బత్తాని రాహుల్ తడూరి అనిల్ పాల్గోనారు

## అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ

### - కాంగ్రెస్ రామగుండం ఇన్‌ఛార్జి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్

గోదావరిఖని, ప్రభాతవార్త.



అన్నా చెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగని కాంగ్రెస్ రామగుండం ఇన్‌ఛార్జి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ అన్నారు. రాఖీ పండుగ సందర్భంగా ఎన్టీపీసీ ఆసిఫ్ నివాసంలో రామగుండం కాంగ్రెస్ ఇన్‌ఛార్జి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్‌కు గోదావరిఖని టౌన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సమ్మెట స్వప్న రాఖీ కట్టారు. నువ్వు నాకు రక్ష, నేను నీకు రక్ష, మనం దేశానికి రక్ష చెప్పుకున్నారు. అలాగే కుల మతాలకు అతీతంగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి.ఆసిఫ్ పాషా, యువజన కాంగ్రెస్ నాయకులు ఎండి.నజీంకు ఆమె రాఖీ కట్టారు.

## 19వ రోజు కొనసాగిన విఆర్ఎల సమ్మె

ముత్తారం, ప్రభాతవార్త.

హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ముత్తారం మండల విఆర్ఎల జెఎసి చేపట్టిన సమ్మె 19వ రోజు శుక్రవారం కొనసాగింది. ఈ సందర్భంగా ముత్తారం గ్రామ రైతులు విఆర్ఎల సమ్మెకు మద్ధతు ప్రకటించారు. కాగా సిఎం కెసిఆర్ చిత్ర పటానికి విఆర్ఎలు రాఖీలు కట్టి నిరసన తెలిపారు. సమ్మెలో విఆర్ఎల అధ్యక్షులు వమునుకుల శివ కుమార్, ఉపాధ్యక్షులు ఊదరి నాగరాజు, ప్రధాన కార్యదర్శి కూరాకుల రాజు, జిల్లా కో కన్వీనర్ అంజయ్య, మండల విఆర్ఎలున్నారు. ఇచ్చిన హామీలను అమలు చేసేంత వరకు సమ్మె విరమించబోమని విఆర్ఎ జెఎసి



నాయకులు అన్నారు.

## సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో ఉత్తమ ఉద్యోగులు వీరే

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



వజ్రోత్సవ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా సింగరేణి సంస్థ ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేసి సన్మానిస్తుందని, ఇందులో భాగంగా సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని వివిధ గనులలో పని చేస్తున్న 6గురిని ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేయడం జరిగిందని ఏరియా డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. చీరాల ప్రసాద్ ఇపి ఆపరేటర్ ఓసిపి 3, వెన్నం సురేష్ మోటార్ మెకానిక్ ఓసిపి 3, కచ్చకాయల శ్రీనివాస్ ఎస్‌డిఎల్ ఆపరేటర్ వకీలుపల్లి గని, అలిసెట్టి రమేష్ బదిలీ వర్కర్ వకీలుపల్లి గని, వర్లరాజ్‌కుమార్ చార్జ్ హ్యాండ్ ఓసిపి 3 సిహెచ్‌పిలను ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేసినట్లు తెలిపారు. వీరికి సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో నిర్వహించే స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఏరియాజిఎం టి.వెంకటేశ్వర్ రావు చేతుల మీదు గా ఘనంగా సన్మానం చేయడం జరుగుతుందని, అలాగే కొత్తగూడెంలో నిర్వహించే స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో మాదాసు రామ్మూర్తి హెడ్ ఓవర్ మెన్ ఓసిపి 3ని ఉత్తమ సింగరేణీయన్‌గా సన్మానించడం జరుగుతుందని డిజిఎం వివరించారు.

## జాతీయ సమైక్యతను చాటేందుకు హర్ ఘర్ తిరంగాను జయప్రదం చేయండి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



స్వాతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా జాతీయ సమైక్యతను చాటేందుకు హర్ ఘర్ తిరంగాను జయప్రదం చేయండని సింగరేణి ఆర్జీ 2 సివిల్ డిపార్ట్‌మెంట్ ఇఇ రాజు కోరారు. సివిల్ డిపార్ట్‌మెంట్‌పై శుక్రవారం జాతీయ జెండా విశిష్టతను తెలియజేస్తూ హర్ ఘర్ తిరంగాలో భాగంగా జెండాలను పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఇఇ రాజు మాట్లాడుతూ ప్రతి ఇంటిపై జాతీయ జెండా రెపరెపలాడాలని పిలుపునిచ్చారు. ఫిట్ కార్యదర్శి చంద్రమౌళి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జెటిఓ రాధాక్రిష్ణ, శానిటేషన్ సూపర్ వైజర్ శ్రీరాంకోటి, కోటేష్, సుధాకర్, బుచ్చయ్య, లక్ష్మినారాయణ, రాంరెడ్డి, సమ్మయ్య, కిరణ్, శంకర్, సింగరేణి కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ సమావేశ మందిరంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



మండల పరిషత్ సమావేశ మందిరంలో రాఖీ పౌర్ణమి ఘనంగా జరిపారు. మండల అధ్యక్షుడు నూనెటి సంపత్ యాదవ్,జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డికి ఆశవర్కర్లు తదితర మహిళలు రాఖీ కట్టి తమ సోరదబావని చాటు చెప్పారు. రాఖీ పౌర్ణమి అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాష్ట్రం ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు మహిళలతో రాఖీ పౌర్ణమి నాయకులు అధికారులు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆడపు శ్రీదేవి రాజు,ఎంపీడీవో రామ్మోహన చారి ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు,అధికారులు అనాధికారులు పాల్గొన్నారు

## ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

ఎలిగేడు,ప్రభాతవార్త :



అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతికగా రాఖీ పండుగను మండలం లోని అన్ని గ్రామాల్లో ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. ప్రభుత్వం వజ్రోత్సవాల్లో సందర్భంగా రాఖీ పండుగను ఘనంగా జరుపుకోవాలని ఆదేశాలు జారీ చేయడంతో అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా ప్రజాప్రతినిధులు రాఖీ పండుగను జరుపుకున్నారు. మండలంలోని మహిళా ప్రజాప్రతినిధులు రాఖీలు కట్టి తమ సోదరా భావాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగా రేణుక,ఎంపీపీ స్రవంతి, సర్పంచులు సింధుజ, మాడ కొండల్‌రెడ్డి, తంగేళ్ల స్వప్న,ఎలిగేడు ఉపసర్పంచి కె.వెంకటేశ్వరావు,గోల్లె కావేరి,ప్రభావతి,ఐలయ్యయాదవ్, చిలుముల సౌమ్య, ఎల్లవ్వ, సింగిల్విండో చైర్మన్ గోపి,విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసమూర్తి, ఎంపీఓ అనిల్ రెడ్డి, వైద్య సిబ్బంది ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలను పాటించి ప్రమాదాలను నివారించాలి

### - జగిత్యాల ఎంవిఐ వంశీధర్

మల్యాల, ప్రభాత వార్త:

ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలు బారిన పడకుండా జాగ్రత్తలు వహించాలని జగిత్యాల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వంశీధర్ కోరారు. ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ... ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, వాహనంకు సంబంధించిన పూర్తి పత్రాలు పొందాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ట్రాఫిక్ మోటారు వాహనాల చట్టం నిబంధనలను పాటించాలని కోరారు. ఈ విద్యాసంవత్సరం వివిధ ప్రైవేటు పాఠశాలలకు చెందిన బస్సుల కండిషన్ ఫిట్‌నెస్ కోసం తనిఖీలు చేపట్టి పరిశీలించడం జరిగిందన్నారు. వాహనాల తనిఖీలో భాగంగా గత 11 రోజుల్లోనే జిల్లాలో రూ. 3.47లక్షల ఆదాయం పన్ను రూపంలో వసూలు చేయడం జరిగిందన్నారు. వాహనాల టాక్స్ చెల్లింపులకు తనిఖీలతో పాటు పూర్తి స్థాయి పత్రాలు లేని వాహనాలకు జరిమానాలను విధించడం కోసం విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నట్లు జగిత్యాల ఎంవిఐ వంశీధర్ తెలిపారు. మోటార్ వాహనాల చట్టం నిబంధనలను పాటించి, ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.

## ఆలయ నిర్మాణానికి భూమి పూజ

పాలకుర్తి, ప్రభాతవార్త.

మండలంలోని గన్ శ్యాందాస్ నగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఒరియా కాలనీలో శుక్రవారం ఆలయ నిర్మాణానికి భూమి పూజ జరిగింది. కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు తెరాసా సీనియర్ నాయకులు పీట్ల గోపాల్ తన సొంత ఖర్చులతో దుర్గా మాత ఆలయ నిర్మాణానికి పూనుకున్నారు. ఇందులో భాగంగానే భూమి పూజకు పూనుకున్నారు. ఆలయ నిర్మాణం పట్ల కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు. దైవ చింతన, మానసిక ప్రశాంతత ఇలాంటి కార్యాల ద్వారా చేకూరుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బండారి శ్రీవాణి కిరణ్, లారీ ఓనర్ అసోసియేషన్ అధ్యక్షులు కంకటి శ్రీనివాస్, గ్రామ అధ్యక్షులు దండుగుల లక్ష్మణ్, ఇతర నాయకులు ముత్యాల కనకయ్య, ఒల్లపు లక్ష్మయ్య, కొమిరె రాజు తదితరులున్నారు.

# గెల్లు శ్రీనివాస్ యాదవ్‌కు రాఖీలు కట్టిన మహిళా నేతలు

### - ఆడబిడ్డలకు శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట, ప్రభాత వార్త:



టిఆర్ఎస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ గెల్లు శ్రీనివాస్ యాదవ్‌కు జమ్మికుంట మహిళా కౌన్సిలర్లు, మహిళా నాయకులు, కార్యకర్తలు రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు మాట్లాడుతూ... ప్రపంచ దేశంలో ఎక్కడ లేని విధంగా మహిళల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు సిఎం కేసీఆర్ తన పాలనలో అమలు చేసి మహిళలను గౌరవిస్తున్నారని అన్నారు. శుక్రవారం జమ్మికుంట గాంధీ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సిఎం కేసీఆర్ చిత్రపటానికి మహిళా కౌన్సిలర్లు రాఖీలు కట్టి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు నాట్యం చేస్తారని పురాణాలు చెబుతున్నాయని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా మహిళల కోసం అమలు చేస్తున్నారని అన్నారు. మహిళల కోసం ఆసరా పింఛన్లు, వితంతు పింఛన్లు, కేసీఆర్ కిట్, కళ్యాణ లక్ష్మి, ఎన్నో అద్భుతమైన పథకాలను అమలు చేస్తున్న ఘనత సిఎం కేసీఆర్ దే అని అన్నారు. హుజు రాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ గెల్లు శ్రీనివాస్ మాట్లాడుతూ... తెలంగాణ ఆడబిడ్డల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న సిఎంకి తెలంగాణ ఆడ బిడ్డలందరూ తోబుట్టువుగా భావించి శుక్రవారం రాఖీ పండగను ఘనంగా నిర్వహి స్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి మున్సిపల్ చైర్మన్‌కు, గెల్లు శ్రీనివాస్‌కు, టిఆర్ఎస్ నాయకులకు రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ టంగుటూరు రాజ్‌కుమార్, పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి, పలువురు కౌన్సిలర్లు, మహిళా నేతలు పాల్గొన్నారు.

## బిజెపి పట్టణ శాఖ బిజెవైఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

జమ్మికుంట, ప్రభాత వార్త:



ఆజాదికా అమృత్ మహోత్సవం అభియాన్‌లో భాగంగా శుక్రవారం బిజెపి జమ్మికుంట పట్టణ శాఖ, బిజెవైఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ మాట్లడుతూ... 75ఏండ్ల స్వాతంత్ర్యం పురస్కరించుకుని హర్ ఘర్ తీరంగా కార్యక్రమాన్ని ప్రతి ఒక భారతీయుడు వారి ఇంటిపైన జాతీయ జెండాను ఎగురవేయాలని అదే విధంగా మన భారత ప్రధాని నరేంద్రమోదీ 75 సంవత్సరాల దినోత్సవం సందర్భంగా ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే ఈ స్వాతంత్ర్యం అని, రజకార్ల పాలన నుండి మనకు విముక్తి కలిగి ప్రతి ఒక్క భారతీయుడు భారతదేశం నాదే అని గుండె మీద చెయ్యి వేసుకోని నా భారతదేశం ఖ్యాతి గురించి భారత ప్రజల యోగ క్షేమాలే నా లక్ష్యమని భారత ప్రధాని నరేంద్ర మోదీ చెప్పడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జీడి మల్లేష్, కోరే రవీందర్, పల్లపు రవి, మోతే స్వామి, కొలకాని రాజు, ఇటికాల స్వరూప అప్ప మధు, అశోక్, సమ్మయ్య, రాజేష్, ఠాగూర్ రాకేష్, నగేష్, కైలాష్ కోటి గణేష్, ఠాగూర్ రాకేష్, రంజాన్, నిరూప రాణి, రాచపల్లి ప్రశాంత్, రామస్వామి, శ్రీను, జనార్ధన్ రెడ్డి, వెంకటేష్, శ్రీధర్, మహేందర్, చిరంజీవి, రవి, సునీల్, వెంకన్న, సుధాకర్, సమ్మయ్య, ప్రవీణ్, రవీందర్, అఖిల్, శ్రీను, వెంకటేష్, రాకేష్, ప్రవీణ్, కిషోర్, సాయి, మహేష్, చందు తదితరులు పాల్గొన్నారు.

## అన్నా చెల్లెళ్ల, అక్కా తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ

ముత్తారం, ప్రభాతవార్త.



అన్నా చెల్లెళ్ల, అక్కా తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగ ముత్తారం మండలంలో ఘనంగా జరిగింది. చాలా మంది అక్కలు, చెల్లెలు రాఖీ పండుగ సందర్భంగా ముందు రోజు గురువారం, పండుగ రోజు శుక్రవారం వారి వారి అన్న, తమ్ముళ్ల వద్దకు చేరుకున్నారు. వివిధ రకాల రాఖీలను అన్న, తమ్ముళ్ల కోసం కొనుగోలు చేశారు. తమ తమ వెంట తెచ్చిన రాఖీలను అక్కలు, చెల్లెలు శుక్రవారం ఉదయాన్నే అన్న, తమ్ముళ్లకు కట్టారు. రాఖీలు కట్టి నువ్వు నాకు రక్ష, నేను నీకు రక్ష, మన దేశానికి రక్ష అని చెప్పుకున్నారు. రాఖీ పండుగ వేడుకలతో అందరి ఇండ్లలో సంతోషకరవాతావరణం కనిపించింది. గ్రామాల్లో అక్క, చెల్లెలు, అన్నా, తమ్ముళ్లలో సందడి వాతావరణం నెలకొంది. తమకు రాఖీలు కట్టిన అక్కా చెల్లెలకు, అన్న తమ్ముళ్లు కానుకలను అందజేశారు.

## ఆర్ఎఫ్‌సిఎల్‌లో కాంట్రాక్టు కార్మికుడు మృతి

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం ఎరువుల కర్మాగారం ఆర్ఎఫ్‌సిఎల్‌లో కాంట్రాక్టు కార్మికుడు గుండె పోటుతో మృతి చెందాడు. ఎరువుల కర్మాగారంలో కాంట్రాక్టర్ గోవర్ధన్ రెడ్డి స్టోర్ లోకేషన్‌లో మంగలపల్లికి చెందిన పి.రమాపతి అనే కాంట్రాక్టు కార్మికుడు రోజూ వారీ విధులు నిర్వహిస్తున్నాడు. శుక్రవారం మధ్యాహ్నం భోజనం చేస్తున్న సమయంలో ఒక్కసారిగా కుప్పకూలిపోవడంతో అధికారులు వెంటనే ఆయన్ని గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఆయన అప్పటికే మృతి చెందిన డాక్టర్లు తెలిపారు.

## సింగరేణి ఆర్జీ I ఆధ్వర్యంలో ఫ్రీడం రన్

గోదావరిఖని, ప్రభాతవార్త.




స్వాతంత్రం సిద్ధించి 75 సంవత్సరాల భారత వజ్రోత్సవాల సందర్భంగా సింగరేణి ఆర్జీ 1 ఆధ్వర్యంలో శుక్రవారం ఫ్రీడం రన్ చేపట్టారు. జిఎం కల్వల నారాయణ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. స్వాతంత్రంలో అసువులు బాసిన అమర వీరుల త్యాగాలను స్మరించుకొంటూ వందే మాతం, భారత్ మాతాకీ జై అనే నినాదాలతో జిఎం కాలనీ నుంచి మెయిన్ రోడ్డు రాజీవ్ గాంధీ విగ్రహం వరకు ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో డిజిఎం పర్సనల్ సిహెచ్.లక్ష్మినారాయణ, అధికారులు రామక్రిష్ణ, ఆంజనేయులు, సాంబ శివ రావు, తిరుపతి రెడ్డి, టిబిజికెఎస్ నాయకులు ప్రవీణ్ కుమార్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్స్ బ ంగారు సారంగపాణి, నరేన్ చక్రవర్తి, సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి, స్పోర్ట్స్ సూపర్ వైజర్ రమేష్, జిఎం కార్యాలయ ఉద్యోగులు, సెక్యూరిటీ సిబ్బంది ఉన్నారు.

## లియోక్లబ్ ఆధ్వర్యంలో ప్లాంట్ ఛాలెంజ్ - 2022

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త




పట్టణంలోని లియో క్లబ్ ఇంటర్నేషనల్ పదికి పైగా దేశాల్లో కలిపి ట్రీ ప్లాంటేషన్ ఛాలెంజ్‌ను నిర్వహిస్తున్న లియో క్లబ్ ఆఫ్ దాకా పారిజాత్ డైనమిక్, లియో క్లబ్ ఆఫ్ దాకా పరిజాత్ ఫ్రంట్ లైనర్స్ సంయుక్త నిర్వాహణలో పదికి పైగా దేశాల్లో లియో క్లబ్‌లకు ట్రీ ప్లాంటేషన్ ఛాలెంజ్‌ను ఇవ్వడం జరిగింది. కాగా లియో క్లబ్ ఆఫ్ కోరుట్ల ఛాలెంజ్‌ను స్వీకరించి పట్టణంలోని కల్లూర్‌రోడ్ రహదారికి ఇరువైపులా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో క్లబ్ నాయకులు జిల్లా మణిరాజ్, ఎండి.అమేర్, మనోజ్, శివ, రాజేష్, పవన్, కిరణ్, రాజేందర్,మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం

పాలకుర్తి, ప్రభాతవార్త.

పాలకుర్తి టిఆర్ఎస్ నాయకుడు శుక్రవారం ఈసాలతక్కల్లపల్లిలో సిఎం కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. రక్షాబాంధన్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం చేపట్టిన సంక్షేమ పథకాల పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ వైస్ ఎంపిపి ఎర్రం స్వామి నేతృత్వంలో కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. కెసిఆర్ మహిళల కోసం వారి ఆర్థిక ఎదుగుదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, ఆర్థికంగా, సామాజికంగా మహిళలకు గుర్తింపు వచ్చిందని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు. మరిన్ని సంక్షేమ పథకాలు టిఆర్ఎస్ వల్లనే సాధ్యమని



కార్యక్రమంలో పాల్గొన్న ముల్కాల కొంరయ్య అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో పలువురు తెరాసా నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

**దళిత రత్న అవార్డు గ్రహీతకు సన్మానం...**

మండలానికి చెందిన దళిత రత్న అవార్డు గ్రహిత దేవి లక్ష్మి నర్సయ్యను వైస్ ఎంపిపి ఎర్రం స్వామి ఆధ్వర్యంలో పలువురు నాయకులు శుక్రవారం సన్మానించారు. దేవి లక్ష్మి నర్సయ్య పోలీసు ఉద్యోగాన్ని కూడా వీడి దళితుల సంక్షేమం కోసం సేవ చేయడం అభినందనీయమని అన్నారు. రక్తదాన శిబిరాలతోపాటు పలు మెడికల్ క్యాంప్‌లు, విద్యార్థులకు అనేక రకాలుగా సేవ చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గుల్ల శ్యాం, శ్రీనివాస్, ఎండి.హుస్సేన్, కనకం కొమురెల్లి, చంద్రయ్య తదితరులున్నారు.

## పద్మశాలి సేవా సంఘం ఆద్వర్యంలో బారీ ర్యాలి

కొడిమ్యాల ప్రభాతవార్త:



కొడిమ్యాల మండల కేంద్రంలోని పద్మశాలి సేవా సంఘం ఆద్వర్యంలో బారీ ర్యాలీ రాఖీ పండగ సందర్బంగా జంజీరాల పౌర్ణమిని పురస్కరించుకుని చేనేత మగ్గం నేస్తూ ఊరెగింపుగా ప్రతి ఒక్కరూ రాఖీలు దరించుకుని ఊరెగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అద్యక్షులు చేన్నదేవేందర్, కోశాధికారి గాలిపెల్లి రాజు, ఉపాధ్యాక్షులు గుర్రం ధర్మయ్య, మార్గం ఆశాలు, సామల శేఖర్, రాచర్లశ్రీనివాస్, కొండ లక్ష్మణ్, యువజన సంఘం అద్యక్షులు బోగ రాకేష్, మాజీ అద్యక్షులు మార్గం చిరంజీవి, కార్యదర్శి అంక మహేందర్, ఉపాధ్యాక్షులు కొండా అనిల్, మిట్టపెల్లి మల్లేశం, మంచాల భూమేష్, సామల తిరుపతి, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జెఎన్‌టియు పరిసరాల్లో గుర్తు తెలియని శవం

కొడిమ్యాల ప్రభాతవార్త:



మండలంలోని నాచుపల్లి జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాల పరిసర ప్రాంతంలో చెట్ల పొదల్లో గుర్తు తెలియని వ్యక్తి శవం పడి ఉన్నది. టి షర్ట్ జీన్స్ దరించి ఉన్నట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పట్టణ వాసికి డాక్టరేట్

కోరుట్ల, ప్రభాతవార్త



వరంగల్ కాకతీయ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ డిగ్రీ పట్టాను పట్టణానికి చెందిన గంగారపు సౌజన్య సాధించారు. కెమెస్ట్రీ విభాగంలో మాలిక్యూలర్ ఇంటరాక్షన్ స్టడీస్ బేస్ట్ ఆన్ ఎక్సెస్ థర్మో డైనమిక్స్ ట్రాన్స్‌పోర్‌ట ప్రాపర్టీస్ లిక్విడ్ మిక్సర్ ఆఫ్ ఫ్రొఫియో ఫెనోస్ విత్ డిఫరెంట్ ఆర్గానిక్ సాల్వెంట్స్ ఎల్‌కే అనే అంశంపై ప్రొఫెసర్ సవిత జోష్ణ పర్యవేక్షణలో పరిశోధన చేసిన ఆమె కాకతీయ యూనివర్సిటలో పీహెచ్‌డీ థీసీస్ సమర్పించారు. కాగా సౌజన్య భర్త వాసాల చాణుక్య పట్టణ ఆ ంధ్రబ్యాంక్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు.

## ఎంసెట్ ఫలితాల్లో మెరిసిన మాస్ట్రో విద్యార్థినీ

కోరుట్ల, ప్రభాతవార్త



శుక్రవారం ప్రకటించిన ఎంసెట్ ఇంజనీరింగ్ ఫలితాల్లో పట్టణంలోని మాస్ట్రో బాలిక జూనియర్ కళాశాలకు చెందిన సంకు సంజీవ రాష్ట్రస్థాయిలో 4170ర్యాంక్ సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ ఆకుల రాజేష్ తెలిపారు. జగిత్యాల జిల్లాలోనే సంకు సంజీవ సాధించిన 4170ర్యాంక్ ఉత్తమమైన ర్యాంక్ అని తెలిపారు. రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించిన సంజీవను కళాశాల కరస్పాండెంట్, అధ్యాపక బృందం అభినందించారు.

## ఘనంగా సామూహిక రాఖీ వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని మార్కండేయ ఆలయంలో పురపాలక సంఘం, ఐసిడిఎస్ సంయుక్త ఆద్వర్యంలో సామూహిక రాఖీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఈ వేడుకలను నిర్వహించారు. రాఖీలను కట్టి విశిష్టతను చాటారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, వైస్‌చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి సాంబయ్య, మున్సిపల్ కమీషనర్ శాంతికుమార్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, పురపాలక సంఘం మేనేజర్ ప్రశాంత్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ రవీందర్, మాజీ ఎంపిటిసి ఎలిగేటి తిరుపతి, పద్మశాలి సంఘం అద్యక్షులు దండె రాజయ్య, అంగన్‌వాడి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ ఆద్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు

కొడిమ్యాల ప్రభాతవార్త:



కొడిమ్యాల మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలోఆర్ఎస్ఎస్ ఆద్వర్యంలో రక్షాబందన్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు, యువకులకు మహిళలకు రాఖీ కట్టినారు. నేను నీకు రక్ష, నీవు నాకు రక్ష మనం ఇద్దరం దేశానికి, ధర్మానికి రక్షఅంటూ రాఖీలు స్వయం సేవకులు కట్టినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కొడిమ్యాల ఉప మండల ప్రముఖ్ మంచాల శ్రీనివాస్, స్వయం సేవకులు ఏనుగు ఆదిరెడ్డి, అంకం జనార్ధన్, గుండేటి రమేష్, ఎల్లం శ్రీనివాస్, కంచర్ల రవి, మార్గ మనోహర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సీయం సహాయ నిధి చెక్కుల అందజేత

కథలాపూర్, ప్రభాతవార్త



వేములవాడ నియోజకవర్గ ఎమె ్మల్యే చెన్నమనేని రమేష్ బాబు సహకారంతో రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి కృషితో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను శుక్రవారం అందజేశారు. మండలంలోని భూషణ్ రావుపేట్ గ్రామానికి చెందిన బాదినేని లక్ష్మి రూ. 20వేలు, ముష్కు లత రూ. 15వేలు, పల్లికొండ లక్ష్మి రూ. 30వేలు మంజూరీ కాగా అట్టి చెక్కులను బాపురెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొండ ఆంజనేయులు, నాయకులు తిట్ల శంకర్, మహేందర్, రామకృష్ణ, శేఖర్‌రెడ్డి, మాధవరెడ్డి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల ఆజాది కా అమృత్ మహోత్సవ్

పాలకుర్తి, ప్రభాతవార్త.



రామగుండం నియోజక వర్గం కాంగ్రెస్ ఇన్‌ఛార్జి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మండలంలోని బసంతనగర్‌లో శుక్రవారం ఆజాది కా అమృత్ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కేశోరాం సిమెంట్ కర్మాగారం ఆవరణలో ఆయన కార్మికులతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్మికులకు జెండాలు పంచి ఆజాది కాఅమృత్ మహోత్సవ్ గొప్ప తనాన్ని వివరించారు. దేశ స్వాతంత్రం కోసం అనేక మంది స్వతంత్ర సమరయోధులు చేసిన త్యాగాలను వివరించారు. అనంతరం ఆయన కంపెనీ నుంచి అధికారులు, కార్మికులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి బసంతనగర్ రాంమందిర్ వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గంగాధర రమేష్, సీనియర్ నాయకులు ముక్కెర శ్రీనివాస్, దుర్గం నరేందర్, వాసు, పాత రవీందర్‌తోపాటు కంపెనీ ఐఆర్ మెనేజర్ వెంకటేశ్వర్లు హాజరయ్యారు.

## కెసిఆర్ చిత్రపటానికి పాలాబిషేకం

కొడిమ్యాల ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్‌ను విదుల్లోకి తీసుకోవడంతో అందుకుగాను ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి రాఖీలు కట్టి పాలాబిషేకం సర్పంచ్ తాళ్లపల్లి సుజాత శ్రీనివాస్ గౌడ్, ఫీల్డ్‌అసిస్టెంట్ అమనగంటి కృష్ణవేణి ఆద్వర్యంలోనిర్వహించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రాష్ట్రంలో ఉన్నటువంటి ఫీల్డ్ అసిస్టెంట్‌లను ఉద్యోగం లోకి తీసుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ముఖ్యంగా ఫీల్డ్ అసిస్టెంట్ ల కుటుంబాల్లో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సత్తు తిరుపతి, వార్డు సభ్యులు ఆకుల సురేష్, సత్తు తిరుపతి, సత్తు పర్శారాములు, టిఆర్ఎస్‌గ్రామశాఖ అద్యక్షులు మల్యాల మహేందర్ అంగన్‌వాడి టీచర్‌లు సత్తు మల్లిశ్వరి, మల్యాల లావణ్య, నాయకులు తాళ్లపల్లి చంద్రయ్య, ఆకుల తిరుపతి, నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెరిసిన ఆణిముత్యం

చొప్పదండి ప్రబాతవార్త:



ఎంసెట్ 2022 ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల చొప్పదండిలో ఎంపిసి గ్రూపు విద్యార్థి ఎండి. అస్లామ్‌కు 13754వ ర్యాంకువచ్చిందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎ. శరత్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ చదివిన విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని అన్నారు. ఈ అవకాశాన్ని 10వ తరగతి పాసైన విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్లు పొందాలని తెలిపారు.

## కెటిఆర్‌కు పాలాబిషేకం

చొప్పదండి ప్రభాతవార్త:



టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కెటిఆర్ పిలుపు మేరకు రాఖీ పండగ సందర్బంగా చొప్పదండి పట్టణం లోని 2వ వార్డు పరిధిలో కౌన్సిలర్ మున్సిపల్ కౌన్సిలర్ల ఫోరం అద్యక్షులు మాడూరి శ్రీనివాస్ ఆద్వర్యంలో కెసిఆర్ చిత్రపటానికి మెప్మా మహిళా సంఘం గ్రూపు సభ్యులతో రాఖీ కట్టించారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ అజ్జు, మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ కొత్త గంగారెడ్డి, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లీం ఆధ్వర్యంలో వజ్రోత్సవాలు

కోరుట్ల టౌన్ ప్రభాతవార్త




కోరుట్ల జమా మసీదులో ఆజాదీకా అమృత్ మహోత్సవాలు, స్వతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా ముస్లీం సోదరుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ముస్లీం నాయకులు ఎండి.సుజాయిత్ అలీ, అడ్వకేట్ ఫసివుద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుక్రవారం జుమాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి జామే మజీద్ ఆవరణలో ముస్లీం సోదరులు మూడు రంగుల జెండాలు, ముస్లీం స్వతంత్ర్య యోధుల చిత్రాల ప్లెక్సీతో ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. భారతదేశానికి స్వత ంత్ర్య తీసుకురావడానికి ముస్లీంల పాత్ర ఉందని, లక్షలాది ముస్లీంలు ప్రాణత్యాగాలు చేశారన్నారు. ఈ నెల 13న స్థానిక కింగ్స్ గార్డెన్ ఫంక్షన్ హాల్ నుండి భారీ ర్యాలీ నిర్వహిస్తున్నామని ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మసిఉద్దీన్, రియాజ్, రవూఫ్, షఫీ, బారీ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ముత్తారం, ప్రభాతవార్త.

మండలంలోని ఖమ్మంపల్లి సబ్ స్టేషన్ పరిధిలో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఎఇ ఖాసీం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మంపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని ముత్తారం, అడవీ శ్రీరాంపూర్, లక్కారం గ్రామాలకు ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, వినియోగదారులు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## పొన్నం పాదయాత్రకు చందుర్తి కాంగ్రెస్ నాయకుల మద్దతు



చందుర్తి, ప్రభాతవార్త :

మాజీ పార్లమెంట్ సభ్యులు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కృషిచేస్తున్న పొన్నం ప్రభాకర్ పాదయాత్రకు చందుర్తి మండల కాంగ్రెస్ నాయ కులు మద్దతు తెలిపారు. గత నాలుగు రోజుల నుండి ప్రారంభమైన పొన్నం ప్రభాకర్ పాదయాత్ర అగ్రహారం నుండి బోయినపల్లి మండలం నీలోజీపల్లి వరకు శుక్రవారం కొనసాగగా చందుర్తి జడ్పిటిసి నాగం కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతపంటి రామస్వామి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పార్టీ నాయకులు కార్యకర్తలు పాదయాత్రలో పొన్నంతో అడుగులు వేశారు. ఈ సందర్భగా జడ్పిటిసి కుమార్ మాట్లాడుతూ దేశంలో బిజెపి, రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ పాదయాత్ర చేస్తున్నారని తెలిపారు. పొన్నం పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, పార్టీ కార్యకర్తలే కాకుండా సామాన్య ప్రజలు స్వచ ్ఛందంగా తరలివచ్చి పొన్నంకు స్వాగతం పలకడం శుభపరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొజ్జ మల్లేశం, గొట్టె ప్రభాకర్, కనకరాజు, దారం చంద్రం, ముస్కు పద్మ మల్లారెడ్డి, నేతికుంట జలపతి, పులి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## అన్నా చెల్లెల్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ

తిమ్మాపూర్, ప్రభాతవార్త:

అన్నా చెల్లెల్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ తిమ్మాపూర్ మండల కేంద్రంలో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రతి అక్కా చెల్లెలె తన అన్న తమ్ముళ్లకు రాఖీ కట్టి స్వీట్లు పంచి వారి ప్రేమను చాటుకున్నారు. నీకు నేను రక్ష, నాకు నువ్వు రక్ష అంటూ రాఖీ పండుగ వేడుకలు ఆనందోత్సహంగా జరుపుకున్నారు.

## ఆడబిడ్డ వివాహానికి సర్పంచ్ పెండ్లీ కానుక

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఒడ్డేపల్లి సుగుణ రాజయ్య దంపతుల కుమార్తె సుమన వివాహం గ్రామంలో గ్రామ సర్పంచ్ పోతుల నర్సయ్య ముఖ్య అతిధిగా హజరై నూతన వధూవరులను ఆశీర్వదించి పెండ్లీ కానుకగా 5016 రూపాయలు అందించారు. ఈ కార్యక్ర మంలో ఎంపిటిసి లక్ష్మి భూమయ్య, రాజయ్య, నర్సయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త

భారతీయ సంస్కృతీ, సాంప్రదాయానికి ప్రతిరూపంగా భావించే రక్షాబందన్ వేడుకలను శుక్రవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఆడపడుచులు పుట్టింటికి చేరుకొని తమ సోదరులకు ప్రేమతో కలకాలం సంతోషంగా జీవించాలని కోరుతూ రాఖీలు కట్టి దీవిస్తారు అన్నాచెల్లెళ్ల మధ్య అనుబంధాన్ని చాటి చెప్పే పండుగా రాఖీ పండుగ. ప్రతి ఏటా శ్రావణ మాసం పౌర్ణమి రోజున రాఖీ పండుగను ఆనందోత్సవాల మధ్యయ జరుపుకుంటారు. అన్నా చెల్లెల్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలకు సూచకంగా నిర్వహించుకునే మహోత్తరమైన పండుగ రాఖీ. రాఖీ పౌర్ణమి సందర్భంగా పట్టణంలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈశ్వరీయ బ్రహ్మకుమారీస్



ఆధ్వర్యంలో కోరుట్ల సీఐ రాజశేఖర్‌రాజు, ఎస్సై సతీష్, ఆర్డీఓ వినోద్‌కుమార్‌లతో పాటూ పలువురుకి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ జంద్యాల పౌర్ణమి సందర్భంగా స్థానిక శివ మార్కండే యకోటి నవదుర్గాలయం ఆధ్వర్యంలో భక్తి శ్రద్దలతో జంద్యాలు ధరించారు. కాగా శివపార్వతుల శోభాయాత్ర పట్టణ వీధుల గుండా నిర్వహించారు.

**కథలాపూర్‌లో....**

కథలాపూర్ : మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని కస్తూరీబా బాలిక విద్యాలయంలో రక్షాబందన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల జడ్పీటీసీ నాగం భూమయ్య, ఎస్సై రామచంద్రంగౌడ్‌లు స్కూల్ సందర్శనకు రాగా విద్యార్థులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులు ప్రజాప్రతినిధులకు రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ నాంపెల్లి లింబాద్రి, సింగిల్ విండో డైరెక్టర్ గుండారపు గంగాధర్, కల్లెడశంకర్, జీవన్‌రెడ్డి, రవి, కిరణ్, రాజు, రమేష్, మహేష్, నర్సింగం తదితరులు పాల్గొన్నారు.

## బిసి గురుకుల పాఠశాలలో రాఖీ పౌర్ణమి వేడుకలు

వెల్గటూర్, ప్రభాతవార్త :



రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం వెల్గటూర్ మండలంలోని స్తంభంపల్లి గురుకుల పాఠశాల విద్యార్థులతో కలిసి తెరాస నేతలు రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, నాయకులు ఎంపీపీ కునమల్ల లక్ష్మి లింగయ్య, జడ్పిటిసి బి.సుధారాణి రామస్వామి, ఎంపిటిసి ముగాల రాజేశ్వరి ఆప్యాయంగా రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నా చెల్లెలు, అక్కా తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీక ఈ రక్షాబంధన్ అని తెలిపారు. అనంతరం 75వ సా ్వతంత్ర భారత వజ్రోత్సవాల వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు సింహాచలం జగన్, ప్రధాన కార్యదర్శి జుపాక కుమార్, గుండా జగదీశ్వర్, రంగు తిరుపతి, పెద్దూరి భరత్, ముగాల సత్యం, కోటయ్య, మల్లేష్, అశోక్, నర్సయ్య, రవితేజ, ప్రధానోపాధ్యాయులు జక్కని రాజేశం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రెండు బైకులు ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు

మానకొండూర్, ప్రభాతవార్త:



మండలంలోని రంగపేట గ్రామంలో రెండు బైకులు ఢీకొని ఎల్ రమేష్ అనే యువకుడుకి తీవ్ర గాయాలు అయినట్లు గ్రామస్తులు తెలిపారు. మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన ఎల్ రమేష్ తన బైక్ పై దేవంపల్లి గురుకుల పాఠశాలలోని తన కుమారుడుని రాఖీ పండుగ సందర్భంగా కలిసేందుకు వెళ్తుండగా రంగపేట గ్రామ సరిహద్దులో రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొనడంతో రమేష్‌కు తలకు తీవ్ర గాయాలు కాగా కరీంనగర్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం 108 వాహనంలో తరలించారు. కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు.

## సుడా ఛైర్మన్ జీవిఆర్‌కు రాఖీ కట్టిన సోదరీమణులు

మానకొండూర్, ప్రభాతవార్త:



కరీంనగర్ సుడాఛైర్మన్, టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు మానకొండూర్ కేంద్రంలోని తన నివాసంలో రక్షాబంధన్ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రాఖీ పండుగ సందర్భంగా ప్రేమ ఆప్యాయతలు, సహో దర భావాలు వెల్లి విరిసాయి. సోదరీమణుల రాకతో జీవిఆర్ నివాసంలో సందడి నెలకొంది. రాఖీ పండుగ సందర్భగా జీవి రామకృష్ణారావుతో పాటు ఆయన సోదరుడు రఘునందన్‌రావుకు సోదరీమణులు వోడతల పద్మశ్రీ, సంఘర్స్ కృష్ణశ్రీ, కోటిచింతల కళ్యాణి రాఖీ కట్టి సోదరభావాన్ని చాటుకున్నారు. రాఖీ సండుగ వేడుకలను నిర్వహించుకున్నారు. రాఖీ కట్టిన సోదరీమణులకు జీవిఆర్ పాదాభివందనం చేసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. జీవితకాలం మీకు అండగా ఉంటామని జీవిఆర్ అన్నారు.

## ఘనంగా రాఖీ పండుగ వేడుకలు

మానకొండూర్, ప్రభాతవార్త:



మానకొండూర్ మండలం లోని వివిధ గ్రామా లలో రాఖీ పౌర్ణమి పండుగ వేడుకలను మండల ప్రజలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రాఖీ పండుగ రోజున అన్న దమ్ములకు అక్కాచెల్లెలు రాఖీ కట్టి వారి సోదరభావాన్ని చాటుకుంటారు. రాఖీ కట్టిన అక్కాచెల్లెల్లకు అన్న దమ్ములు తమకు తోచినంత కట్నం పెడుతూ, పాదాభివందనం చేసి ఆశీర్వాదం తీసుకుంటారు. ఇంటి ఆడబిడ్డ రాఖీ పండుగ రోజున రాకతో కుటుంబ సభ్యులు స్వాగతం పలికి రాఖీ కట్టి అక్కాచెల్లెల్లకు అన్నదమ్ములు తమ ప్రేమానురాగాలను పంచుకుంటూ మీకు మేము జీవితకాలం ఆపదలో అండగా ఉంటామని పోదరులు తెలిపారు.

## ఘనంగా ఇందుర్తిలో సమైక్యత రక్షాబంధన్ నిర్వహణ

### - సర్పంచ్ సంధ్యారాణి శ్రీనివాస్

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని ఇందుర్తి గ్రామంలో జాతీయ సమైక్య రక్షాబంధన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాఖీ పౌర్ణమి కావడంతో సర్పంచ్ అంబాల సంధ్యారాణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతీయ సమైక్యత రక్షాబంధన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంధ్యారాణి శ్రీనివాస్ మాట్లాడుతూ.... పెద్దపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి ఆధ్వర్యంలో 75వ స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఇందుర్తి గ్రామంలో కేసీఆర్ చిత్రపటానికి రక్షాబంధన్ కట్టి ప్రత్యేక రాఖీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాఖీ



కట్టడంతో ప్రజలు జాతీయ సమైక్యతను పెంపొందించాలని గ్రామ ప్రజలందరికి రాఖీ పౌర్ణమి శుభాకంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంబాల సంధ్యారాణి శ్రీనివాస్, ఉప సర్పంచ్ రాజిరెడ్డి, స్పెషల్ ఆఫీసర్ లీల, గ్రామశాఖ ఉపాధ్యక్షులు రాసాల అశోక్, కో ఆప్షన్ సభ్యులు మొగిళి, టిఆర్ఎస్ నాయకులు, గట్టు శ్రీనివాస్, అంబాల నర్సయ్య, అంగాన్‌వాడీ టీచర్ రమాదేవి, సిఏ రమ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా నూలు పౌర్ణమి వేడుకలు

## మార్కండేయ శోభయాత్ర

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**

సిరిసిల్ల పట్టణంలో ఘనంగా నూలు పౌర్ణమి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కండేయ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అవరణలో యజ్ఞం నిర్వహించారు. అనంతరం జంజిరా దారణ చేశారు. శివలయంలో ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు జంజిరాలు వేసుకున్నారు. సాయంత్రం మార్కండేయఆలయం నుండి మార్కేండేయ శోభయాత్ర పాత బస్టాండ్ నేతన్న విగ్రహం వరకు పద్మశాల కులబందువుల పాల్గొన్నారు. శోభ యాత్రలో నృత్యలు అందరిణి అకర్షించాయి. జై మార్కండేయ అంటు నినాదలు చేశారు. నేతన్న విగ్రహాంకు పూలమాల పద్మశాలి సంఘం అధ్యక్షుడు గాజుల బాలయ్య, పట్టణ అధ్యక్షుడు గోలి వెంకటరమణ, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ వేశారు. నూలు ధారణ చేశారు. ఈ కార్యక్రమంలో జిందం చక్రపాణి, బోల్లి రాంమోహన్, గుడూరి ప్రవిణ్, లగ్గిశెట్టి శ్రీనివాస్, మంచె శ్రీనివాస్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ గాజుల నారయణ, గుండ్లపెల్లి పూర్ణచందర్, పద్మశాలి నాయకులు పాల్గొన్నారు.









# ఆడపడుచులందరికీ అండగా తెలంగాణ ప్రభుత్వం

### - రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

ఆడపడుచులందరికీ తెలంగాణ ప్రభుత్వం అండగా ఉందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో

భాగంగా రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ సమైక్యత రక్షాబాంధన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఆసరా ఫించన్లు ముఖ్యంగా ఒంటరి మహిళలకు ఒక అన్నగా ఉండాలని ముఖ్యమంత్రి కెసిఆర్ ఆసరఫా ఫించన్ ఇస్తున్నారని అన్నారు. ఆసరా ఫించన్‌లతోపాటు కెసిఆర్ కిట్, కల్యాణ లక్ష్మి లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు ఆడపడుచులకు ఉపయోగపడుతున్నాయని అన్నారు. ఆడపడుచులకు రక్షగా ఉన్నానని చెప్పడానికే వజ్రోత్సవాల్లో భాగంగా రక్షాబాంధన్ కార్యక్రమం నిర్వహించడం జర ఉగుతుందని అన్నారు. నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ మాట్లాడుతూ జాతీయ సమైక్యత ప్రతిబింబిచేందుకే ఈ ఉత్సవాలలో రక్షా బాంధన్ కార్యక్రమానికి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కమీషనర్ బి.సుమన ౯ రావు, కార్పొరేటర్లు బాలరాజ్‌కుమార్, శంకర్ నాయక్, నాయకులు జెవి రాజు, దుబాసి మల్లేష్, అసిస్టెంట్ ఎగ్జామినర్ రాజేశ్వర్ రావు, మెప్మా డిఎంసి రజనీ, టిఎంసి శ్వేత, సిఓలు, ఆర్‌పిలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్ర పటానికి రాఖీలు కట్టారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు పరస్పరం రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రాఖీలు కట్టుకొని మిఠాయిలు పంచుకున్నారు.



## వరద బాధితులకు సాయం

### - రూ. 4 లక్షల విలువ గల దుప్పట్లు, చాపలు పంపిణీ

**ధర్మపురి, ప్రభాతవార్త :**

కొన్ని రోజుల క్రితం కురిసిన భారీ వర్షాల కారణంతో ధర్మపురి గోదావరి నది ఉప్పొంగిపోయి గోదావరి ఒడ్డున ఇండ్లలోకి రాగా చాలా మంది పేదవారు నష్టపోగా వారికి కొంత ఆసరాగా ధర్మపురికి చెందిన వుయ్ హెల్ప్ యు స్వచ్ఛంద సంస్థ పక్షాన రూ.4 లక్షలు విలువ చేసే దుప్పట్లు, చాపలు పంపిణీ చేసి తమ ఔదార్యం చాటుకున్నారు. గోదావరి ఒడ్డున ఇండ్లలోకి వరద రావడంతో చాలా మంది సామాగ్రి సైతం కొట్టుకుపోయింది. కొంతమంది పూరి గుడిసెలో నివాసం ఉండేవారు నిరాశ్రయులయ్యారు. వారికి కప్పుకునేందుకు సైతం చెద్దర్లు కూడా లేకపోవడంతో కొంతకాలం నుండి ధర్మపురికి చెందిన కొందరు యువకులు వియ్ హెల్ప్ యు అనే స్వచ్ఛంద సంస్థ పేరుతో ప్రతినెలా సేవా కార్యక్రమాల కోసం డబ్బులు జమచేస్తున్నారు. వరద బాధితుల దృష్ట్యా స్థానికులతో పాటు ఇతర ప్రాంతాల్లో ఉన్న తమ మిత్రబృందం సహకారంతో రూ. 4 లక్షలు పోగు చేశారు. వాటితో వుయ్ హెల్ప్ యు స్వచ్ఛంద సంస్థ కన్వీనర్ బొల్లపెల్లి గణేష్ 400 చద్దర్లు, 1100 దుప్పట్లను కొనుగోలు చేయించి స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు తమ మిత్రబృందంతో కలిసి పంపిణీ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సంగి సత్తెమ్మ, వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, వార్డు పరిధిలోని కౌన్సిలర్లు, అయ్యోరు వేణుగోపాల్, సంగనభట్ల సంతోషి, పురాణం కిర్మణయి, గరిగె అరుణ, సీనియర్ పాత్రికేయులు సంగనభట్ల రామకిష్టయ్య, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఇందారపు రామకృష్ణ, ఎల్ఐసీ బ్రాంచి మేనేజర్ ఇందారపు రాంకిషన్, సదరు స్వచ్ఛంద సంస్థ సభ్యులు చిరంజీవి, వినయ్, సంజీవ్, శ్రీకాంత్ శర్మ, నటరాజ్, సుముఖ్, తదితరులు పాల్గొన్నారు.



## పొన్నం పాదయాత్రకు మద్దతు తెలిపిన గౌడ సంఘం

**చందుర్తి, ప్రభాతవార్త :**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనురిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్ చేపడుతున్న పాదయాత్రకు సనుగుల, రామారావుపల్లి గౌడ సంఘం



నాయకులు శుక్రవారం మద్దతు పలికారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా పొన్నం ప్రభాకర్ రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం పెద్దమ్మ ఆలయం నుండి చేపట్టిన పాదయాత్ర నాలుగో రోజు వేములవాడ నంది కమాన్ వరకు శుక్రవారం చేరుకోగా పొన్నం ప్రభాకర్‌కు సనుగుల గౌడ సంఘం అధ్యక్షులు బొల్లిపెల్లి నాగయ్యగౌడ్ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. పొన్నం ప్రభాకర్‌తో పాటు వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ పారీ ్ట బాధ్యులు ఆది శ్రీనివాస్‌కు కూడా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంల నాయకులు ఏగోళం శ్రీనివాస్‌గౌడ్, నేరెళ్ళ పర్శరాములు, జువ్వాజి నాగరాజ్, ప్రభాకర్, బొల్లిపెల్లి చిరంజీవి, శేఖర్, రామచంద్రం, పులి నాగయ్య, ఏగోళం కిష్ట స్వామిగౌడ్ ఉన్నారు.

## దేశానికి అభివృద్ధి ఫలాలు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే

### - మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్

**వేములవాడ, ప్రభాతవార్త :**

భారతదేశానికి అభివృద్ధి ఫలాలు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు. గంభీరావుపేట మండలం పెద్దమ్మ ఆలయం నుండి పొన్నం ప్రభాకర్ చేపట్టిన పాదయాత్ర శుక్రవారం వేములవాడ నందికమాన్ వరకు చేరుకున్నది. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర ఉద్యమం నాటి నుండి ప్రజా సంక్షేమం వరకు దేవంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అండగా నిలిచిందన్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా ఇప్పటి దేశ ప్రజలకు తామే స్వాతంత్రం తెచ్చామన్నట్లుగా బిజెపి అసత్య ప్రచారాలను ప్రజలపై రుద్దుతోందని, స్వాతంత్రం తెచ్చిన తొలినాల్లలో చేసిన అనేక రంగాల అభివృద్ధి నేటి దేశానికి సురక్షితమైన ఆర్థిక సుస్థిరతను సాధించిందని పేర్కొన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆస్తులన్నీ కార్పోరేట్ రంగాలకు తాకట్టు పెడుతూ నిర్వీర్యం చేస్తోందన్నారు. కాంగ్రెస్ మయాంలో ఏర్పాటు చేసిన టెక్స్‌టైల్ పార్కును ఇప్పటి వరకు మళ్ళీ అభివృద్ధి చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. బండి సంజయ్ నియోజకవర్గానికి ఇప్పటి వరకు చేసిందేమీ లేదని ఆరోపించారు. మతతత్వాన్ని రెచ్చగొడుతూ కేవలం రాజకీయ పబ్బం మాత్రమే గడుపుకుంటుందని మండిపడ్డారు. మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయమన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి రాగానే ముంపు గ్రామాల సమస్యలన్నీ పరిష్కరిస్తామన్నారు. ఆనాడు ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాల నిర్వాసితులకు ఇచ్చిన డబుల్ బెడ్‌రూం హామీని నెరవేర్చలేదని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత డబుల్ బెడ్‌రూం మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత ఆది శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాగుల సత్యనారాయణగౌడ్, నాయకులు సాగరం వెంకటస్వామి, పిల్లి కనకయ్య, వకుళాభరణం శ్రీనివాస్, కాయితి నాగరాజు, చింతపంటి రామస్వామి, షేక్ ఫిరోజ్ పాషా, ముడికె చంద్రశేఖర్, కదిరె రాజ్ కుమార్‌గౌడ్, బాస రాజశేఖర్, కనికరపు రాకేష్, కత్తి కనకయ్య, చిలువేరి శ్రీనివాస్‌గౌడ్, ఏటి యాదవ్, సగ్గు పద్మ, పాత సత్యలక్ష్మి, జగన్మోహన్‌రెడ్డి, బొడ్డు రాములు, చిలుక రమేష్, చీర్లవంచ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# గురుకుల హాస్టల్లో రక్షాబంధన్ వేడుకలు

**వేములవాడ, ప్రభాతవార్త :**

మంత్రి కేటిఆర్, ఎమ్మెల్యే రమేష్‌బాబు ఆదేశాల మేరకు వేములవాడ పట్టణంలోని బైపాస్ రోడ్డులో గల మహాత్మాగాంధీ జ్యోతిరావు పూలే గురుకుల బాలికల హాస్టల్లో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్, మంత్రి కేటిఆర్ చిత్రపటాలకు మున్సిపల్ చైర్‌ఫర్సన్ రామతీర్థపు మాధవి, విద్యార్థినీలు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షుడు పుల్కం రాజు మాట్లాడుతూ అన్నా చెల్లెళ్ల అనురాగానికి ప్రతీక రాఖీ పండుగ అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళల సంక్షేమం కోసం



అహర్నిశలు కృషిచేస్తున్నారని, ఇంటికి పెద్ద కొడుకులా ఒక సొంత అన్నలా ఆడబిడ్డకు మేనమామలా ఉండి మహిళా సంక్షేమం కోసం చాలా పథకాలు తీసుకువచ్చారన్నారు. ఒంటరి మహిళా పెన్షన్, వితంతు, బీడీ, ఆసరా పెన్షన్, వడ్డీలేని రుణాలు, కళ్యాణలక్ష్మి, షాది ముబారక్, గర్భిణీలకు పాప పుడితే 13 వేలు, కేసీఆర్ కిట్టును రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని, రాష్ట్ర వ్యాప్తంగా మహిళా గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి వారి ఉన్నత విద్యకు ప్రోత్సహిస్తుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మహిళలు వెన్నుదన్నుగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మధు రాజేందర్, కౌన్సిలర్లు నీలం కళ్యాణి శేఖర్, నరాల శేఖర్, ఇప్పపూల అజయ్, కోఆప్షన్ కట్కూరి శ్రీనివాస్, బాబున్, పార్టీ ప్రధాన కార్యదర్శి కందుల క్రాంతి, నాయకులు పీర్ మహ్మద్, రవిచంద్రగౌడ్, పైడ శ్రీనివాస్, గడ్డమీది రాజు, మైలారం రాము, శ్రీనివాస్, రహీల్, ఇబ్రహీం, ఆరె సత్యనారాయణ, గురుకులం స్కూల్ ప్రిన్సిపాల్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**మంథని - ప్రభాతవార్త**



శ్రావణమాసం శుక్రవారాన్ని పురస్కరించుకుని మంథని పట్టణంలోని మహాలక్ష్మి దేవాయలయంలో ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు ఆయనకు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి కృపతో అందరు సుఖసంతోషాలతో ఉండాలని ఆయన అన్నారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సెగ్గెం రాజేశ్, మున్సిపల్ కౌన్సిలర్ పెంద్రు రమ సురేశ్‌రెడ్డి, నాయకులు మార్వాక నిహారిక, మాజీ జడ్పీటీసీ మూల సరోజన తదితరులు పాల్గొన్నారు.

## పట్టుదలతో చదవాలి ఉన్నతంగా ఎదగాలి

### - జగిత్యాల జిల్లా ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రబాతవార్త**



ప్రతి విద్యార్థి పట్టుదలతో చదివి ఉన్నతంగా ఎదగాలని జగిత్యాల జిల్లా ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల రూరల్ మండల లక్ష్మీపూర్ మహాత్మ జ్యోతిభా పూలే బాలికల గురుకుల పాఠశాలను జగిత్యాల జిల్లా ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అకాస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలోని సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. తన చిన్ననాడు ప్రభుత్వ పాఠశాల విద్యాభ్యాస జ్ఞాపకాలను విద్యార్థులతో పంచుకున్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం రక్షాబందన్ వేడుకల సందర్భంగా విద్యార్థులు ఎమ్మెల్యేకు రాఖీ కట్టగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసి పట్టుదలతో చదివి గొప్పవారు కావాలని అన్నారు. రాష్ట్రం, దేశం కీర్తి పెంచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెరుకు జాన్, ఎంపిటిసి సునిత లక్ష్మణ్, ఆత్మ చైర్మన్ రాజిరెడ్డి, నాయకులు సత్తి రెడ్డి, చంద్రరెడ్డి, నరేష్ పాల్గొన్నారు.

## ప్రేమ, ఆప్యాయతలు పంచుకునేది రాఖీ పండుగ

### మేయర్ వై. సునీల్‌రావు



**కరీంనగర్ కార్పోరేషన్, ప్రభాతవార్త:**

ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు కుల మతాలకు అతీతంగా .. ప్రేమాను రాగాలు, ఆప్యాయతలతో ఆనందంగా జరుపుకునే ఏకైక పండుగ రాఖీ అని కరీంనగర్ మేయర్ వై.సునీల్‌రావు అన్నారు. మేయర్ క్యాంపు కార్యాలయంలో రక్షాబందన్ వేడుకలు జరిగాయి. నగరపాలక సంస్థ కార్పోరేటర్లు గందెమాధవి, గంట కళ్యాణి, బ్రహ్మకుమారీలు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా మేయర్ మాట్లాడుతూ తెలుగువారి సంస్కృతి, సాంప్రదాయాలతో కుల మతాలకు అతీతంగా జరుపుకునే పండగే రాఖీ పండగ అన్నారు. మహాభారత కాలంలో శ్రీకృష్ణుడుకి ద్రౌపది దేవి రాఖీ కట్టి కలకాలం రక్షించమని కోరిన నాటి నుంచి తెలుగు ప్రజల్లో రాఖీ పండుగ చాలా గొప్పదన్నారు. ఈ సంధర్భంగా నగర ప్రజలకు సునీల్‌రావు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## ఫ్రీడమ్ కప్ ఆటల పోటీలలో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్న వారు నమోదు చేసుకోవాలి

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా నిర్వహించనున్న ఫ్రీడమ్ కప్ ఆటల పోటీలలో పాల్గొనడానికి ఆసక్తి ఉన్న వారు ఆగస్టు 13 సాయంత్రం లోగా రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, కమీషనర్ బి.సుమన్ రావు ఒక ప్రనకటనలో కోరారు. పురుషులకు వాలీబాల్, కబడ్డీ, టగ్ ఆఫ్ వార్, 400 మీటర్ల పరుగు పందెం, మహిళలకు త్రోబాల్, టగ్ ఆఫ్ వార్, టెన్నికాయిట్, 200 మీటర్ల పరుగు పందెం పోటీలు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. సాధారణ ప్రజలు, యువతీ యువకులు ఈ పోటీలకు అర్హులని వారు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు కూడా పై క్రీడాంశాల్లో వేర్వేరుగా పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 15, 16 తేదీల్లో మండల స్థాయిలో నిర్వహించిన పోటీలలో నెగ్గిన వారికి జిల్లా స్థాయిలో ఈ నెల 17, 18 తేదీల్లో పోటీలు ఉంటాయని తెలిపారు. మరిన్ని వివరాలకు రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో లేదా, మధూకర్ ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ 9494458748లో సంప్రదించాలని సూచించారు.

## గొల్లపెల్లి పోలీస్ శాఖ ఆద్వర్యంలో స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలు

**గొల్లపల్లి ప్రబాతవార్త**



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల వేడుకల సందర్భంగా గొల్లపెల్లి ఎస్సై దత్తాద్రి 2కె రన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గొల్లపెల్లి ఎంపిపి నక్క శంకర్ మాట్లాడుతూ ఎంతో మంది త్యాగాలతో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఈ నెల 15 ఆగస్టు కి 75 సంవత్సరాలు పూర్తి కావస్తున్న సందర్భంగా త్యాగధనుల ప్రాణత్యాగాలను స్మరించుకోవడం దేశ పౌరుల బాధ్యత అని అన్నారు. అలాగే వైస్ ఎంపిపి ఆవుల సత్యం మాట్లాడుతూ ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని, ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణలో 8 నుండి 12 రోజులపాటు కార్యక్రమాలకు ఏర్పాటు చేపట్టాలని పేర్కొన్న నేపథ్యంలో స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల వేడుకల్లో భాగంగా 2కె రన్ గొల్లపెల్లి అంబేద్కర్ చౌరస్తా నుండి గుంజపడుగు గ్రామం వరకు నిర్వహించామని పేర్కొన్నారు. ఎఎంసి వైస్ చైర్మన్ బోయపోతు గంగాధర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలు మండల కేంద్రంలో జరుపుకోవడం ఆనందంగా ఉందనా న్నరు. ఈ కార్యక్రమంలో భాగంగా 2కె రన్ నిర్వహించడం చిన్నవారి నుండి పెద్దవారి వరకు రేపటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లపెల్లి ఎంపిపి న క్క శంకర్, వైస్ ఎంపిపి ఆవుల సత్యం, ఎఎంసి వైస్ చైర్మన్ బోయపోతు గంగాదర్, టిఆర్ఎస్ నాయకులు రాంచందర్ రెడ్డి, ప్రజాప్రతినిదులు, అధికారులు, పిల్లలు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న ఇద్దరికి ఎల్వోసి అందజేసిన మంత్రి కొప్పుల ఈశ్వర్

**గొల్లపెల్లి ప్రబాతవార్త**



హైదరాబాద్ క్యాంపు కార్యాలయంలో అనారోగ్యంతో బాధపడు తున్న ఇద్దరికి మరింత మెరుగైన వైద్య సహాయం అందించేందుకు గాను మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎల్వోసి అందజేశారు. జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం చిల్వాకోడూర్ గ్రామానికి చెందిన తెరాస పార్టీ సీనియర్ కార్యకర్త లచ్చయ్య గత ఆరు రోజుల క్రితం రోడ్డు ప్రమాదవశాత్తు తీవ్రంగా గాయపడగా వారిని స్వయంగా సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ నిమ్స్ ఆసుపత్రిలో అడ్మిట్ చేసి, వారి ఆర్థిక పరిస్థితి తెలుసుకొని లచ్చయ్య చికిత్స కోసం 2 లక్షల రూపాయలు, అదే గ్రామానికి చెందిన అబ్దుల్ సమ్మద్ కొడుకు మెహరాజ్ అనారోగ్యంతో నిమ్స్ చేరగా వారి చికిత్స కోసం 3 లక్షల రూపాయల ఎల్ఓసి లను మంజూరు చేయించి ఇందుకు సంబందించి పత్రాలను మంత్రి శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు ముఖ్యమ ంత్రి కెసిఆర్‌కు, మంత్రికి లబ్ధిదారు కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు, చిల్వాకోడూర్ పాక్స్ చైర్మన్ మాధవరావు కృతజ్ఞతలు తెలిపారు.

## మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు రాఖీ కట్టిన 25వ డివిజన్ కార్పొరేటర్

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



మంథని ఎమ్మెల్యే, మాజీ మంత్రి, కర్ణాకట కాంగ్రెస్ ఇన్‌ఛార్జి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు రామగుండం 25వ డివిజన్ కార్పొరేటర్ నగునూరి సుమ లత రాజు మంథనిలోని ఆయన ఇంటికి శుక్రవారం వెళ్లి రాఖీ కట్టారు. ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు మాట్లాడుతూ అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా రాఖీ పౌర్ణమి వేడుకలు జరుపుకోవడం జరుగుతుందని, ఇలాంటి అప్యాయత అనురాగాలు మరే దేశంలో ఉండవని అభి వర్ణించారు. కుటుంబ సభ్యుల మధ్య ఆత్మీయ అనురాగాల మధ్య జరుపుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ నాయ కులు న గునూరి రాజు, 26వ డివిజన్ అధ్యక్షులు మిట్టపల్లి మహేందర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంచర్ల మహేష్ యాదవ్, 25వ డివిజన్ బిసి సెల్ అధ్యక్షులు పెంచాల సమ్మయ్య తదితరులున్నారు.

## ఎమ్మెల్యే చే బ్యాంకు బాండ్ల అందజేత

**జగిత్యాల బ్యూరో ప్రబాతవార**



జగిత్యాల జిల్లా రూరల్ మండల లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ ఎడమల మోహన్ రెడ్డి కుటుంబ సభ్యుల ఆద ్వర్యంలో గ్రామానికి చెందిన అనాథ పిల్లలు ఇళ్లందుల పల్లవి, అభి లకు 40 వేల రూపాయల ఫిక్సిడ్ బాండ్ ను శుక్రవారం నాడు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ చేతుల మీదుగా పల్లవికి అందజేశారు. గ్రామ పంచాయితీ ఆవరణంలో జరిగిన ఈ కార ్యక్రమంలో సర్పంచ్ జాన్, ఎంపిటిసి సునిత లక్ష్మణ్, ఆత్మచైర్మన్ రాజిరెడ్డి, నాయకులు సత్తి రెడ్డి, చంద్రరెడ్డి, నరేష్, సంపత్ పాల్గొన్నారు.

## బిజెపి నేతల బైక్ ర్యాలీ

రుద్రంగి, ప్రభాతవార్త :

అజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా మర్ ఘర్ తిరంగ్ కార్యక్రమాన్ని రుద్రంగి మండల బీజేపీ అధ్యక్షులు రాసూరి నర్సారెడ్డి, ఆజాదికా అమృత్ మహోత్సవ మండల కన్వీనర్ బోయిని రాజు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు నంద్యాడపు వెంకటేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా దేశ ప్రజలందరూ కూడా వారి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దీనిని ఒక పండుగ వాతావరణంలాగా జరుపుకోవాలని, దేశభక్తిని చాటుకోవాలని, జాతీయ మహనీయుల యొక్క చరిత్రను, వారి త్యాగాలను స్మరించుకోవాలన్నారు. తెలుగు బిడ్డ పింగళి వెంకయ్య జాతీయ జెండాను రూపకల్పన చేశారు. ఎంతో మంది అమరవీరుల త్యాగ ఫలితమే మనం అనుభవిస్తున్న స్వతంత్ర స్వేచ్ఛ వాయువులు అని గుర్తు చేవారు. వారి యొక ృ చరిత్రను నేటి తరానికి ఎంతో స్ఫూర్తినిస్తుందని, వారి ఆశయాలను భావి భారత పౌరులుగా మనం తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆజాదికా అమృత్ మహోత్సవం మండల కోకన్వీనర్ నంద్యాడపు రాజేష్, దర్ర రెడ్డి, గడ్డం రవి, తోపారపు లత, గడ్డం గణేష్, గసికంటి సురేష్, మంగ రమేష్, దరిపెల్లి మహేష్, ఉప్పులూటి రవి, నంద్యాడపు శ్రీను, ఉప్పులూటి నరేష్, చింతలపెల్లి గంగారెడ్డి, కొక్కుల శ్రీనివాస్, బాసాని రాజేందర్, మర్రిపెల్లి రాజేశం, కాసోజీ అనిల్, రాచకొండ లక్ష్మినారాయణ, పడాల సురేష్, మంచే వసంత్ తదితరులు పాల్గొన్నారు.



## పట్టణ ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ పట్టణ ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో హార్ ఘర్ తిరంగ్ బైక్ ర్యాలీని శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల్లో దేశ భక్తిని పెంపొందించే దిశగా ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని తెలిపారు. బోలో స్వతంత్ర భారత్ కీ జై... జై జైవాన్ జై కిసాన్, హార్ ఘర్ తిరంగా నినాదాలతో ఈ ర్యాలీ ఈద్గా మైదానం, కోరుట్ల బస్టాండ్, రాజన్న ఆలయం ముందు నుండి తిప్పాపూర్ బస్టాండ్ వద్ద ముగిసింది. ఈ సందర్భంగా పట్టణ ముస్లిం కమిటీ అధ్యక్షుడు అక్రమ్ మాట్లాడతూ స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో స్వతంత్ర భారత వజ్రోత్సవాలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. మనమందరం ఐక్యమత్యంగా ఉండడం ద్వారానే భారత్ ప్రపంచ దేశాలకు మార్గదర్శకంగా, శక్తివంతమైన దేశంగా ఉందని కొనియాడారు. మహానుభావుల జీవిత చరిత్రలు చదివి వాళ్ళ ఆశయాలకు అడుగులు వేయాలని సూచించారు. మనం అనుభవిస్తున్న ఈ స్వతంత్రం వెనుక ఎంతో మంది మహానుభావుల ప్రాణత్యాగం ఉన్నదని కొనియాడారు. ర్యాలీని విజయవంతం చేసిన సోదరులకు, సహకరించిన పోలీసులకు, మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సిరిగిరి రామచంద్రం, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు షేక్ బాబున్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పీర్ మొహమ్మద్, జర్నలిస్టులు లాయక్ పాషా, కలీం పాషా, మన్నాన్, సయ్యద్ పాషా, రసూల్, ఖాజా నైముద్దీన్, ముస్లిం కమిటీ కార్యదర్శి వలి మహమ్మద్, ముస్లిం నాయకులు అంజద్ పాషా, షేక్ రియాజ్, అబ్దుల్ రఫీఖ్, ముస్లిం కమిటీ అధ్యక్షులు షేక్ ఇమామ్, అబ్దుల్ రజాక్ బషీర్, సయ్యద్ కరీం, ముస్లిం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## తంగళపల్లిలో రాఖీ పౌర్ణమి సంబరాలు

### - ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్ చిత్రపటాలకు రాఖీ కట్టిన ఎంపీపీ

తంగళపల్లి, ప్రభాతవార్త :

తంగళపల్లి మండల ఏంద్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్ ఫ్లెక్సీ చిత్రాలకు ఎంపీపీ పడగల మానస, టిఆర్ఎస్ మహిళా నేతలు రాఖీలు కట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అన్నా చెల్లెలు, అక్కా తము ృళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్ పాలనలో రాష్ట్ర ప్రజలందరూ సుఖ, సంతోషాలతో జీవించాలని అభిలాషించారు. మండల ప్రజలందరూ కుటుంబ సభ్యులతో రాఖీ పండుగను ఆనందంగా జరుపుకోవాలని పేర్కొన్నారు. ఈ రాఖీ వేడుకల్లో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, కందుకూరి రామాగౌడ్, టిఆర్ఎస్ మహిళా నేతలు మోర నిర్మల, కోడం సంధ్యారాణి, శోభ, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో నూలు పౌర్ణమి వేడుకలు

తంగళపల్లి, ప్రభాతవార్త :

నూలు పౌర్ణమి దినోత్సవం సందర్భంగా తంగళపల్లి మండలంలోని పద్మనగర్ పద్మశాలి సేవా సంఘంలో నూలు పౌర్ణమి దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. గాయత్రి హోమం, మహా జంజముల యజ్ఞం, జంజముల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష ులు మోర శ్రీకాంత్, ఉపాధ్యక్షులు సామల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కుమ్మరికుంట శ్రీహరి, కోశాదికారి అన్నల్దాస్ చంద్రశేఖర్, సహాయ కార్యదర్శి గూడూరి దేవదాస్, సాంస్కృతిక కార్యదర్శి ఆడెపు అమర్, మాజీ అధ్యక్షులు మోర నర్సయ్య, మంగళపల్లి యాదగిరి, వేముల మల్లేశం, అన్నల్‌దాస్ నారాయణ, గుంటుక మహేష్‌లు పాల్గొన్నారు.



## సీనియర్ సిటిజన్స్‌కి డాక్టర్ బంగారు స్వామి చేయూత

తంగళపల్లి, ప్రభాతవార్త :

తంగళపల్లి మండలంలోని చీర్లవంచ గ్రామానికి చెందిన సీనియర్ సిటిజన్స్ కోసం గ్రామ సర్పంచ్ జక్కుల రవీందర్, టిఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజులు కరీంనగర్‌కు చెందిన డాక్టర్ బంగారు స్వామిని సీనియర్ సిటిజన్ సభ్యులకు నడుము, మెడ, కాళ్ళ పట్టీలు కావాలని అడుగగా వెంటనే డాక్టర్ బంగారు స్వామి స్పందించి 30 వేల రూపాయల విలువ గల పట్టీలు కొనిచ్చారు. ఈ సందర్భంగా జక్కుల నాగరాజు మాట్లాడుతూ బంగారు స్వామి, భారర్య డాక్టర్ రజినిది చీర్లవంచ కావడంతో గ్రామానికి వచ్చి పట్టీలను సీనియర్ సిటిజన్స్‌కు వారి చేతుల మీదుగా అందజేస్తారు అని తెలిపారు. సీనియర్ సిటిజెన్లు, చీర్లవంచ ప్రజల తరపున డాక్టర్ బంగారు స్వామికి కృతజ్ఞతలు తెలిపారు.



## పొన్నం పాదయాత్రకు మద్దతు

రుద్రంగి, ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, కరీంనగర్ మాజీ ఎంపీ



పొన్నం ప్రభాకర్‌గౌడ్ చేస్తున్న పాదయాత్రకు మద్దతు తెలిపేందుకు శుక్రవారం రుద్రంగి మండల కాంగ్రెస్ నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నియంత పాలన నడుస్తుందన్నారు. ప్రజలను చైతన్యవంతులను చేస్తూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే ధ్యేయంగా పొన్నం పాదయాత్ర చేస్తున్నారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శులు చెలుకల తిరుపతి, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, తర్రె లింగం, నాయకులు తర్రె మనోహర్, సామ మోహన్‌రెడ్డి, ధర్న మల్లేశం, పిడుగు లచ్చిరెడ్డి, మాడిశెట్టి అభిలాష , గుగ్గిళ్ల వెంకటేష్, గంగాదర నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## అలాయ్, బలాయ్ పోస్టర్‌ను ఆవిష్కరించిన బీఎస్పీ నాయకులు

తంగళపల్లి, ప్రభాతవార్త :

తంగళపల్లి మండల కేంద్రంలో బీఎస్పీ మండల కన్వీనర్ గుండు ప్రేమ్



కుమార్ ఆధ్వర ్యంలో దుబాయిలో ఆగస్టు 14, 2022 జరగనున్న గల్ఫ్ కార్మికుల ఆత్మీయుల అలాయ్, బలాయ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్న బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హాజరు కానున్న నేపథ్యంలో దానికి సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా బివిఫ్ కన్వీనర్ నరేష్, అసెంబ్లీ బివిఎఫ కన్వీనర్ సురేష్, కో కన్వీనర్ ములిగే భాస్కర్, మండల బబివిఎఫ శశికుమార్, శేఖర్, కిషన్, రాజేశం, చందు నరేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ గ్రంథాలయ దినోత్సవ వేడుకలు

తంగళపల్లి, ప్రభాతవార్త :

తంగళపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో గ్రంథాలయం పితామహుడు పద్మశ్రీ డాక్టర ఎస్ఆర్ రంగనాథన జయంతి సందర్భంగా జాతీయ గ్రంథాలయ దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాలలో పలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా గ్రంథ పఠనం పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. కళాశాల గ్రంథ పాలకురాలు వడ్లకొండ రజిత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.రజిని, వైస్ ప్రిన్సిఆపల్ సుధా సింధు, అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.



## దుర్శేడ్ గ్రామంలో రాఖీ పండుగ సంబరాలు

**కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:**

రాఖీ పండుగను పురస్కరించుకొని టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ రాష్ట్ర మంత్రి ఆదేశాల మేరకు కరీంనగర్ రూరల్ మండలం



దుర్శేడ్ గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ సిఎం కేసీఆర్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ చిత్రపటాలకు గ్రామంలో ఉన్న అక్క చెల్లెళ్ళు అందరూ కలిసి రాఖీలు కట్టారు. తెలంగాణలో ఉన్న అక్కచెల్లెలకు సిఎం కేసీఆర్, గంగుల కమలాకర్ తోడుగా ఉండాలని రాఖీలు కట్టడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా దుర్శేడ్ గ్రామ ఉప సర్పంచ్ సుంకిశాల సంపత్ రావు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అక్కచెల్లెళ్ళకు సిఎం కేసీఆర్, మంత్రి గంగుల కమలాకర్ ఎల్లవేళలా తోడుగా ఉంటారని, అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీరాంమోజు తిరుపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండేటి అనిత, కుమార్, సింగిల్ విండో డైరెక్టర్ తోట తిరుపతి, టిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు నేరెళ్ళ శ్రీనివాస్, రాజ్‌కుమార్, మహిళలు పాల్గొన్నారు.

## ఆనందోత్సవాలతో రక్షాబంధన్ వేడుకలు

**మల్యాల, ప్రభాత వార్త:**

మల్యాల మండల కేంద్రంలో శుక్రవారం రాఖీ పండుగను ఘనంగా



నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదమ్ములకు అక్కచెల్లెలు రాఖీలు కట్టి తమ ఆత్మీయ బంధాన్ని చాటుకున్నారు. అంతేకాకుండా రామన్న పేట, ఒబులాపూర్ గ్రామ పంచాయితీల వద్ద రక్షాబంధన్ వేడుకలను నిర్వహించారు. సర్పంచ్ గడ్డం జలజ, పొన్నం సరోజ, మండల పంచాయితీ అధికారి తాదూరి వాసవిలు గ్రామస్తులకు రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డం మల్లారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు అజార్, కోరుట్ల రవి, పొన్నం మల్లేశం గౌడ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబానికి అండగా నిలుస్తున్న టిఆర్ఎస్

**మల్యాల, ప్రభాత వార్త:**

మల్యాల మండల కేంద్రంకు చెందిన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త బత్తిని సంజీవ్ ఇటీవల కరీంనగర్ - జగిత్యాల ప్రధానామార్గంలోని రాజారం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, కార్యకర్త సంజీవ్‌కు టిఆర్ఎస్ పార్టీ సభ్యత్వంతో పాటు ప్రమాద బీమా కలిగి ఉండడంతో, ఈ మేరకు ప్రమాద బీమా చెక్కును శుక్రవారం కార్యకర్త కుటుంబ సభ్యులకు చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... పార్టీ కార్యకర్తలకు టిఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, కార్యకర్తలను కన్నబిడ్డలా చూసే పార్టీ టిఆర్ఎస్ ఒక్కటేనని పేర్కొన్నారు.



## వర్షాలు తగ్గుముఖం పట్టినా.... మరమ్మత్తులు పట్టవా...??

**మల్యాల, ప్రభాత వార్త:**

నెల రోజులకు పైగా భారీ వర్షాల మూలంగా రహదారులు దెబ్బతిన్నా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. మల్యాల మండల కేంద్రానికి వెళ్ళే ప్రధాన దారిలో బ్లాక్ చౌరస్తా సమీపంలో తారు రోడ్డు వర్షానికి దెబ్బతిని గుంతలు పడగా, నెల రోజుల నుండి అక్కడ ప్రమాదాలు జరగకుండా రోడ్డు మధ్యలోనే డ్రమ్మును ఏర్పాటు చేశారు. అయితే వారంరోజు నుండి వర్షాలు తగ్గుముఖం పట్టినా డ్రమ్మును మాత్రం తొలగించకుండానే ఉంచడం ప్రమాదకరంగా మారింది. అంతేకాకుండా మల్యాల క్రాస్ రోడ్డు వెళ్ళేదారిలోని వరద కాలువ వద్ద కూడా తారు రోడ్డు గుంతలు పడి రాళ్ళు తేలగా ఈ మార్గంలో ప్రయాణం ప్రమాదకరంగా మారింది. ముందే వరద కాలువ ఆకస్మాత్తుగా గుంత తప్పించే ప్రయత్నంలో ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయి. వర్షాలు తగ్గినప్పటికి గుంతలను మరమ్మత్తు చేయకుండా నిర్లక్ష్యం చేయటం వల్ల వాహనదారులు పలు అవస్థలకు గురవుతున్నారు. జరగకూడని ప్రమాదం జరిగితే అందుకు బాధ్యులు ఎవరిని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.



## జమ్మికుంటలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

### -- సిఎం కేసీఆర్ చిత్రపటానికి రాఖీ కట్టిన మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

జమ్మికుంట పట్టణంతో పాటు మండలంలో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అన్నదమ్ముల అక్కచెల్లెళ్ళ ఆత్మీయత అనురాగాలకు ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ అక్క చెల్లెల్లు అన్నదమ్ములకు రాఖీలు కట్టి నాకు నువ్వు నీకు నేను అండగా ఉంటామని స్వీట్లు పంచుకొని రాఖీ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని గాంధీ చౌరస్తాలో రక్షాబంధన్ వేడుకల్లో సిఎం కేసీఆర్ చిత్రపటానికి మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి మహిళా కౌన్సిలర్లు రాఖీ కట్టి రాఖీ పండుగ వేడుకలను ఆనందోత్సవాల మధ్య వైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, కమీషనర్ సమ్మయ్య, మేనేజర్ భూపాల్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## 18న కొండగట్టులో తలనీలాల హక్కులకు టెండర్లు

**మల్యాల, ప్రభాత వార్త:**

ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ ఆంజనేయస్వామి వారి ఆలయంలో ఈనెల 18న తలనీలాలు పోగుచేసుకునటకు హక్కులు ఖరారు చేయడానికి టెండర్లను నిర్వహిస్తున్నట్లు కొండగట్టు ఆలయ కార్యనిర్వహణ అధికారి టి. వెంకటేష్ తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించే టెండర్లలో ఆన్‌లైన్, సీల్డ్ టెండర్లతో పాటు బహిరంగా వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు.

## నేడు మండలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

**మల్యాల, ప్రభాత వార్త:**

మల్యాల మండలంలో విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలో మరమ్మత్తుల దృష్ట్యా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని వినియోగదారులు సహకరించాలని మండల విద్యుత్ ఏఈలు శ్రీనివాస్, కమలేశ్వర్‌లు కోరారు. మల్యాల విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో తాటిపల్లి ఉప కేంద్రం పరిధిలో ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1 వరకు, ముద్దుట్ల విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో నూకపల్లి, రామన్నపల్లి, ఒబులాపూర్, గొర్రెగుండం గ్రామాల్లో ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని వారు తెలిపారు.

## తాటిచెట్టు నుండి జారీ పడి గీతా కార్మికుడికి గాయాలు

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**

జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన పల్లెర్ల మొగిలయ్య అనే గీత కార్మికుడు రోజువారి కులవృత్తిలో భాగంగా తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారి కింద పడడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. గమనించి తోటి గీత కార్మికులు జమ్మికుంటలోని ఒక ప్రైవేటు ఆసుపత్రి కి తరలించి చికిత్స అందించారు. రెక్కాడితే గాని డొక్క నిండని నిరు పేద కుటుంబానికి చెందిన గీత కార్మికుడిని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని గౌడ సంఘ నాయకులు కోరుతున్నారు.



## కేశవపట్నం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన డిసిపి చంద్రమోహన్

**శంకరపట్నం, ప్రభాత వార్త:**

కరీంనగర్ ఆదనపు డిసిపి అడ్మిన్ జి. చంద్రమోహన్ శుక్రవారం




కేశవపట్నం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేశవపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఎస్సి, ఎస్టి అట్రాసిటి కేసుల వివరాలను, పోలీసుల పనితీరును ఎస్ఐ దేశ్ చంద్రశేఖర్‌ను అడిగి తెలుసుకుని ఇటీవల గద్దపాకలో నమోదైనా ఎస్సి, ఎస్టి అట్రాసిటి కేసు ఫిర్యాదు దర్యాప్తులో భాగంగా క్షేత్రస్థాయిలో వాంగ్మూలాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ రూరల్ సిఐ జనార్ధన్, కేశవపట్నం ఎస్ఐ చంద్రశేఖర్, రిసెప్షన్ కౌంటర్ కానిస్టేబుల్ సుధాకర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**చందుర్తి, ప్రభాతవార్త :**

చందుర్తి మండలంలో రక్షాబంధన్ వేడుకలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. రక్షాబంధన్‌ను పురస్కరించుకొని అక్కా చెల్లెల్లు అన్నదమ్ములకు రాఖీలు కట్టి సోదర భావాన్ని చాటారు. రాఖీలతో పాటు స్వీట్లను తినిపించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా మండలంలో బండపల్లి శ్రీలక్ష్మి వెంకటేశ్వరస్వామి, చందుర్తి సాయిబాబా, ఎన్గల్ శివాలయం, లింగంపేట, కట్టలింగంపేట సీతారామచంద్రస్వామి ఆలయాలు, మూడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.









## ఆదిలాబాద్ వార్త

# రక్షాబంధన్ భారతీయ జీవన ఔన్నత్యానికి నిదర్శనం

**- ఎమ్మెల్యే అజ్మీరా రేఖాశ్యామ్‌నాయక్**

**ఉట్నూర్, ప్రభాతవార్త**

రాఖీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని నియోజక వర్గ ప్రజలకు ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖాశ్యామ్ నాయక్ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఎమ్మెల్యే నివాసంలో నాయకులకు ఎమ్మెల్యే రేఖాశ్యామ్ నాయక్ రాఖీలు కట్టారు. అనంతరం ఖానాపూర్ పట్టణ కేంద్రంలో మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాఖీ పండుగ ఉత్సవాల్లో పాల్గొని సీఎం కేసీఆర్ చిత్రపటానికి, అధికారులకు, నాయకులకు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్రజలంతా ఘనంగా జరుపుకునే రక్షాబంధన్ పండుగ సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. రక్షాబంధన్ సంప్రదాయం భారతీయ జీవన ఔన్నత్యానికి నిదర్శనమని, ప్రజలలో సహోదరతత్వాన్ని మరింత పెంచుతుందని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



### మంత్రికి, ఎమ్మెల్యేకి రాఖీలు కట్టిన జిల్లా నాయకురాలు సునీతారెడ్డి..

**ఆదిలాబాద్, ప్రభాతవార్త**

అన్న చెల్లెల ప్రేమానురాగాలుగా నిలిచే రాఖీ పౌర్ణమి సందర్భంగా రాఖీ పండుగను పురస్కరించుకొని ఆదిలాబాద్ జిల్లా రైతు బంధు డైరెక్టర్ కాటిపెల్లి సునీతారెడ్డి శుక్రవారం దేవాదాయ, అటవీశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావులకు రాఖీలను కట్టి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ రాఖీ పండుగ రోజు నేను అన్నలుగా భావించే మంత్రిని ఎమ్మెల్యేని అన్నాచెల్లెళ్ల బంధాలని టీఆర్ఎస్ పార్టీలో అందరం కలిసి మెలిసి ఉంటామని తెలిపారు. ఈ రాఖీ పండుగ వారితో జరుపుకోవడం ఎంతగానో సంతోషంగా ఉందని రైతుబంధు డైరెక్టర్ సునీతారెడ్డి తెలిపారు.

* రాఖీ పండుగను పురస్కరించుకొని శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో బోథ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావుకు తలమడుగు మండల టీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు రత్నాపూర్ సర్పంచ్ రాంబాయి, ఉపాధ్యక్షురాలు పల్లవిలు ఎమ్మెల్యేకి రాఖీ కట్టారు. అనంతరం రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఒకరికొకరు మిఠాయిలను తినిపించుకున్నారు. అక్కాచెల్లెల అనుబంధానికి ప్రతీక ఈ రక్షాబంధన్ అని ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు.



* మమతల మాగానిలో పూసిన పువ్వులుగా స్నేహానురాగాలు నింపుకున్న నవ్వులుగా అనురాగానికి ప్రతికలం అనుబంధానికి ప్రతి రూపాలైన అన్నాచెల్లెల ప్రతికగా గురువారం జిల్లా వ్యాప్తంగా రక్షాబంధన్‌ను ఘనంగా జరుపుకున్నారు. అత్తగారింటికి వెళ్లిన అక్కలందరూ చెల్లెమ్మలందరూ కూడా ఈ రాఖీ పండుగకు అన్నయ్యల దగ్గరికి వచ్చి వారి ప్రేమలను రాఖీ రూపంలో చూపించి ప్రతి సంవత్సరం ఈరోజున రాఖీ కట్టి అన్నలపై ప్రేమను చూపిస్తారు.

**జైనథ్, ప్రభాతవార్త**

మండలంలోని కూర, బహదూర్‌పూర్ గ్రామాల్లో ఎంపీపీ మారిశెట్టి గోవర్ధన్ వారి చెల్లెమ్మ చేతికి రాఖీకట్టి సోదరభావాన్ని తెలియపర్చింది. అదేవిధంగా జడ్పీటీసీ తుమ్మల అరుంధతి రెడ్డి వారి అన్నయ్యకి రాఖీ కట్టింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలంతా ఘనంగా జరుపుకునే రక్షాబంధన్ పండుగ సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు.

**సిరికొండ:** మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో శుక్రవారం రాఖీ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అక్కాచెల్లెళ్లు అన్నదమ్ములకు రాఖీ కట్టి సోదరభావాన్ని తెలియజేశారు. అనంతరం కట్నకానుకలు అందజేసి ఆశీర్వాదం తీసుకున్నారు.

### ఎస్పీ కార్యాలయంలో రక్షాబంధన్ వేడుకలు..

**ఆదిలాబాద్, ప్రభాతవార్త**

జిల్లా వ్యాప్తంగా అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకైనా రాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకొని జిల్లా ఎస్పీ కార్యాలయంలో వన్‌న టౌన్ ఎస్సై సవిత జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డికి రాఖీకి కడుతూ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మహిళ ఎస్సైలు , కానిస్టేబుళ్లు అన్నదమ్ముళ్లంటి కానిస్టేబుల్‌లకు రాఖీలను కడుతూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొని మిఠాయిలను తినిపించుకున్నారు.

### అంబేద్కర్ విగ్రహానికి రాఖీలు కట్టిన మహిళలు..

**నేరడిగొండ, ప్రభాతవార్త**

డాక్టర్ విశారదన్ మహరాజ్ డీఎస్పీ వ్యవస్థాపక అధ్యక్షుల ఆదేశాల మేరకు శుక్రవారం ఆదిలాబాద్ జిల్లాలోని నేరడిగొండ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి మహిళలు రాఖీలు కట్టారు. అనంతరం మహనీయుని పాదాలు తాకి భారతదేశంలో సగభమైన మహిళ లోకాన్ని తన జ్ఞానంతో భారత రాజ్యాంగం రాసి, సర్వ హక్కులు కల్పించి బానిస సంకెళ్ల నుంచి విముక్తులను చేసిన మా పెద్ద అన్న







## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

**ఆదిలాబాద్, ప్రభాతవార్త**



సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎ. వెంకట్ డిమాండ్ చేశారు. ఎస్‌టీఎఫ్ఐ (స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా 23వ అవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదిలాబాద్ పట్టణంలోని టీఎస్‌యూటీఎఫ్ కార్యాలయం వద్ద పతాక ఆవిష్కరణ చేసి మాట్లాడారు. దేశవ్యాప్తమైన ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం పోరాడే ఏకైక సంఘం ఎస్‌టీఎఫ్ఐ మాత్రమే అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పీఎఫ్ ఆర్‌డీఏ చట్టం దుర్మార్గమైనదని, కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానానికి మూల కారణమైన ఈపీఎఫ్ ఆర్‌డీఏ చట్టం ఉన్నంతకాలం ఉద్యోగులకు సమస్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుల కె. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వి. అశోక్, రాష్ట్ర కమిటీ సభ్యులు లక్ష్మణ్‌రావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎ. స్వామి, జిల్లా ఆడిట్ కన్వీనర్ బి. విఠల్‌గౌడ్, జిల్లా కార్యదర్శి సి. విలాస్, మండలాల బాధ్యులు ఓ. అశోక్, మహేందర్,ప్రకాష్ పాల్గొన్నారు.

## 13న ప్రతి గ్రామంలో ర్యాలీ

**సిరికొండ, ప్రభాతవార్త**

స్వాతంత్ర్య భారత వజ్రోత్సవంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో ఈనెల 13న ఉదయం 11గంటలకు ఒర్యాలీ నిర్వహిస్తున్నారు. ఈర్యాలీలో యువతీయువకులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ ర్యాలీ మండల కేంద్రంలోని గాంధీ చౌక్ నుంచి కొనసాగుతుందని పేర్కొన్నారు.



## హర్‌ఘర్ తిరంగా భారీ ర్యాలీ

**నేరడిగొండ, ప్రభాతవార్త**

ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా మండల కేంద్రంలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా ర్యాలీలో తెలంగాణ రాష్ట్ర అధ్యాపక సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జై జవాన్ జై కిసాన్ అంటూ ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ మండల కేంద్రం నుంచి కాకుండా ఆయా గ్రామాల చెందిన యువకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. దేశ ఔన్యత్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన ఎందరో మంది త్యాగధనుల త్యాగాలను సర్మించుకుంటూ ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు సోసైయ హిరసింగ్, ప్రధాన కార్యదర్శి సాబ్లే సంతోష్, నాయకులు మాధవ్‌రావు, బాబారావు పాల్గొన్నారు.

## ఫ్రీడమ్ ర్యాలీని విజయవంతం చేయండి

**- జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి**

**ఆదిలాబాద్, ప్రభాతవార్త**

75వ స్వాతంత్ర వజ్రోత్సవాలను పురస్కరించుకొని ఈనెల 13న ఫ్రీడమ్ ర్యాలీలు నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ డి. ఉదయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని నలుమూలల నుంచి అన్ని వార్డులలో ఉదయం 11గంటలకు తమ ప్రదేశాల నుంచి సామూహికంగా ఫ్రీడమ్ ర్యాలీగా ప్రారంభమై పట్టణానికి ఒక వైపు ఉన్న ప్రజలు ఎన్టీఆర్ కూడలి వద్దకు, అలాగే పట్టణానికి మరోకవైపు ఉన్న ప్రజలు కలెక్టర్ చౌరస్తా వద్దకు ర్యాలీలుగా ఏర్పడి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వి. ఉమేందర్, పట్టణ సీఐలు పి. సురేందర్, కె.మల్లేష్, బి. రఘుపతి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా రక్షాబంధన్ పండుగ





**ఖానాపూర్‌రూరల్, ప్రభాతవార్త**

రాఖీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ ప్రజలకు ఖానాపూర్ ఎమ్మెల్యే అజ్మీరా రేఖ శ్యామ్ నాయక్ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం రోజు ఎమ్మెల్యే నివాసంలో నాయకులకు ఎమ్మెల్యే రాఖీలు కట్టారు. అనంతరం ఖానాపూర్ పట్టణ కేంద్రంలో మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాఖీ పండుగ ఉత్సవాల్లో పాల్గొని సీఎం కేసిఆర్ చిత్రపటానికి మరియు అధికారులకు, నాయకులకు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రజలంగా ఘనంగా జరుపుకునే రక్షాబంధన్ పండుగ సోదరభావానికి ప్రతీకగా దమ్ములకు అనురాగంతో చేతికి రాఖీ కట్టడం గొప్ప సాంప్రదాయమని అన్నారు. ఇది అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్లు జరుపుకునే మహత్తరమైన ఆత్మీయ పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

**ముధోల్, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన ముధోల్ పాటు వివిధ గ్రామాల్లో అన్నాచెల్లెల అనుబంధానికి ప్రతీకైన రక్షాబంధన్ పండుగను శుక్రవారం ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల్లో ఉండే అక్క చెల్లెలు తమ సోదరులకు రాఖీలు కట్టడానికి స్వగ్రామానికి చేరుకున్నారు. సోదరీమణులు రాఖీలు కట్టి సోదరుల నుండి కానుకలు స్వీకరించారు. అదే విధంగా జాతీయ సమైఖ్య రక్షాబంధన్ కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ కార్యాయంలో స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళలు అధికారులు, ప్రజా ప్రతినిధులకు రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. ఫోటోరైటప్‌లు :

**లక్ష్మణచందా, ప్రభాతవార్త**

మండలంలోని రాఖీ పండగ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల పరిషత్ కేంద్రంలో రాఖీలను కట్టినారు. కేజీబివి పాఠశాలలో విద్యార్థులు జాతీయ సామాఖ్యతన రక్షా బంధన్ జరుపుకున్నారు. విద్యార్థులతో ఈ రోజు మనం మన సమాజం కుటుంబం స్నేహితులు మాత్రమే కాకుండా డ్రగ్స్ రహితంగా మారుస్తామని నషా ముక్త భారత్ అభియాన్ కింద ప్రతిజ్ఞ చేయడానికి ఐక్యంగా ఉన్నాము. ఎందుకంటే మార్పు మన లోపల నుండి ప్రారంభమవుతుంది. కాబట్టిన జిల్లాను మరియు తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా మార్చుడానికి కలిసి ప్రతిజ్ఞ చేద్దాం. భారత దేశాన్ని డ్రగ్స్ రహితంగా మార్చేందుకు నా శక్తి మేరకు నేను అన్ని విధాల కృషి చేస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అలాగే మాజీ కో ఆప్షన్ సభ్యుడు జహిర్ కుటుంబ సభ్యులు మతాలకు అతీతంగా జడిప్టఇసి రాజేశ్వర్ రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అద్వల పద్మ రమేష్, జడ్పిటిసి ఒస రాజేశ్వర్, తెరాస జిల్లా కార్యదర్శి అద్వల రమేష్, ఎంపిడిఓ శేఖర్, డిప్యూటి తహసీల్దార్, ఎస్ఐ రాజేహుల్, సర్పంచ్, ఉప సర్పంచ్, స్పెషల్ ఆఫీసర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# ఫ్రీడం ర్యాలీలో స్వచ్ఛందంగా పాల్గొనాలి

**- కలెక్టర్ రాహుల్‌రాజ్**

**కుమ్రం భీం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన రోజువారి కార్యక్రమాల్లో భాగంగా ఈనెల 13వ తేదిన నిర్వహించనున్న ఫ్రీడం ర్యాలీలో ప్రజలందరూ స్వచ్ఛందగా పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ పంచాయతీ, మండల , జిల్లా కేంద్రంలో ఉదయం 10.30 ప్రారంభమయ్యే ఫ్రిడం ర్యాలీలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, యువత, స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చేయాలని కలెక్టర్ కోరారు.



# కాళేశ్వరం అవినీతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి

## రణదీక్ష పోస్టర్ ఆవిష్కరణ

**ముధోల్, ప్రభాతవార్త**

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ అవినీతిపై హై కోర్టు సిట్టింగ్ జడ్పితో న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం ఈనెల 13న హైదరాబాద్‌లోని టీజేఎస్ రాష్ట్ర కార్యాలయంలో చేపట్టే రణ దీక్షను విజయవంతం చేయాలని కోరుతూ టిజేఎస్ ముధోల్ నియోజకవర్గ శాఖ ఆధ్వర్యంలో టీజేఎస్ రణధీక్ష పోస్టర్‌ను ముధోల్ ప్రెస్‌క్లబ్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీజేఎస్ నియోజకవర్గ ఇంచార్జి సర్దార్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణకు తలమానికం అని చెప్పే ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు ఇటీవల కాలం కురిసిన భారీ వర్షాలకు, వరదల ప్రభావంతో పంపు హౌజ్‌లు మునిగి పోయాయని గోదావరి నది ముంపు ప్రాంతాల్లో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని పెద్ద ఎత్తున ఆస్తినష్టం వాటిల్లిందని, ప్రభుత్వ అనాలోచిత విధానల వల్ల కాళేశ్వరం బ్యాక్ వాటర్‌తో ప్రధానంగా గోదావరి నది ఒడ్డున ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని, శాశ్వత పరిష్కారం చూపుతూ నష్టపరిమారం చెల్లించాలని, లక్షకోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు డొల్లతనం ఈ వరదలతో బయటపడిందని విమర్శించారు. ప్రాజెక్టు నిర్మాణాన్ని హై కోర్టు సిట్టింగ్ జడ్జితో న్యా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భోజన, గంగాధర్, సతీష్, పుండలిక్, సాహెబ్‌రావు, విజయ్, రామేశ్వర్, మల్లేష్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్ వార్త



# ఖానాపూర్‌లో డెంగ్యూ కేసులు నమోదు

**ఖానాపూర్‌రూరల్, ప్రభాతవార్త**



పట్టణ కేంద్ర శివాజీనగర్‌లోని కసబ్ గల్లిలో డెంగ్యూ కేసు రావడం జరిగింది. శుక్రవారం రోజున ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు వారి ఇంటి పరిసరాలను పరిశీలించి ఆ ప్రాంతంలోని వైద్య శిబిరం ఏరాప్టఉ చేసి ఇంటింటా జ్వర సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా జయలలిత మాట్లాడుతూ దోమల వలన వచ్చే వ్యాధులు (మలేరియా, డెంగ్యూ, ఇతర వ్యాధులు) ప్రబల కుండా ఉండుటకు గ్రామాల్లో, పట్టణ ప్రాంతాల్లో ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు, మరియు ఆరోగ్య సిబ్బంది ఇంటింటా జ్వరసర్వే, డ్రైడే నిర్వహించి, అవగాహన కల్పించాలని కోరారు.

# 75వ స్వాతంత్ర్య దినోత్సవం ప్రజలు పండుగలా జరుపుకోవాలి

**- బీజేపి అధ్యక్షుడు రఘునాథ్**

**మంచిర్యాల, ప్రభాతవార్త**

అజాదీ కా అమృత్ మహోత్సవ్ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మంచిర్యాల పట్టణంలోని ప్రధాన వీధుల్లో బీజేపి జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ గారి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రగునాథ్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు ఆగస్టు 13 నుండి 15 వరకు ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి ప్రజలు అందరూ ఈ 75వ స్వాతంత్ర దినోత్సవాన్ని ఒక పండుగలాగా జరుపుకోవాలని ప్రజలను కోరుతున్నానని అన్నారు. గత సంవత్సరం స్వాతంత్ర్యం దినోత్సవం రోజున మోదీ అజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం ప్రారంభించి ఒక ఏడాది పాటు దేశ వ్యాప్తంగా అనేక కార్యక్రమాలకు నరేంద్ర మోడీ పిలుపు నిచ్చారు అని అన్నారు. అనేక మంది మహోన్నత వ్యక్తుల ప్రాణ త్యాగాల ఫలితమే దేశానికి స్వాతంత్ర్య వచ్చిందని అన్నారు. భారత దేశం భిన్న మతాలకు, కులాలకు భాషలు కలిగిన దేశం అని అందరూ కలిసి ఉండడం దేశ ఐక్యతకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తం జాజు, మున్నరాజా, సిసోడియా, రజినిష్ జైన్, ఆనంద్ కృష్ణ, కర్ణ శ్రీధన్, పట్టి వెకంట కృష్ణ, రెకందర్ వాణి, గుండా ప్రభాకర్, రంగు శ్రీశైలం, బియ్యాల సతీష్‌రావు, బోయిని హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



మంచిర్యాల వార్త

# ఘనంగా రక్షాబంధన్..







# ఘనంగా సామూహిక యజ్ఞోపవీత ధారత మహోత్సవం



కాగజ్‌నగర్,ప్రభాతవార్త

కాగజ్‌నగర్ పట్టణంలోని ఓల్డ్ కాలనీలో గల శ్రీ ఉమా మహేశ్వర మార్కండేయ దేవాలయంలో పట్టణ పద్మశాలీ సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సామూహిక యజ్ఞోపవీత ధారత మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ప్రత్యేక పూజా కార్యక్రమం, అభిషేకం , గాయత్రి యజ్ఞం నిర్వహించి సామూహియ యజ్ఞోపవీత ధారథ చేసుకున్నారు. అనంతరం మహిళా మణుల ఆధ్వర్యంలో కుల బాంధవులందరికి రాఖీ కట్టి రక్షా బంధనన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలీ సేవా సంఘం అధ్యక్షుడు దాసరి వెంకటేష్, కార్యవర్గ సభ్యులు, పద్మశాలి కులబాంధవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బుద్ధుడి బోధనలు అనుసరణీయం

**- బీఎస్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ప్రభాకర్ గడ్వాలే**



ముధోల్,ప్రభాతవార్త

ప్రపంచానికి శాంతి, అహింసయుత మార్గం చూపిన బుద్ధుని బోధనలు అనుసరణీయమని భారతీయ బౌద్ధ వమాసభ రాష్ట్ర అధ్యక్షుడు ప్రభాకర్ గడ్వాలే అన్నారు. శుక్రవారం తానూర్ మండలంలోని దౌలతబాద్ గ్రామంలో భారతీయ బౌద్ధ వమాసబ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్షావాస్ కార్యక్రమంలో బౌద్ధ ధర్మం సంగీత–లాభాలు అనే అంశంపై మాట్లాడారు. సమాజంలో ప్రజ్ఞ,మైత్రి , కరుణ, ముదితా, ఉపేక్ష అనే భావాలను పెంపొందించేందుకు కృషి చేయాలన్నారు. యువకులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. మూఢనమ్మకాలకు దూరంగా ఉంటూ వైజ్ఞానిక మార్గంలో ముందుకు నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఐ రాష్ట్ర సంస్కార్ విభాగ్ రాష్ట్ర ఉపాద్యాక్షుడు వాగ్మరే నారాయణ్, సంరక్షణ విభాగ్ ఇంచార్జి వాగ్మరే కెర్బా, జిల్లా నాయకులు, పండిత్ వాగ్మరే, శంకర్ కాలేవార్, మాజీ సర్పంచ్ సంబాజి వన్నెకర్, ఉపాసకులు, ఉపాసికులు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకై ప్రభుత్వం కృషి



జైనూర్,ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాలు కల్పినకై ఎంతో కృషి చేస్తుందని జిల్లా జడ్పి కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ అబు తాలిబ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఉర్దూ ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం ద్వారా సరఫరా అయిన విద్యార్థుల యూనిఫాంలు దుస్తులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల కోసం భ్రుత్వం ఉచిత పాఠ్యపుస్తకాలతో పాటు రెండు జతల యూనిఫామ్‌లు అందిస్తుందన్నారు. మధ్యాహ్నా భోజన పథకం కింద సన్నబియ్యం అందిస్తూ పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్నా భోజనం అందిస్తుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వసతులను వినియోగించుకొని విద్యార్థులు ఉన్నత స్థాయి చదువులో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యుడు ఫెరోస్ ఖాన్, పాఠశాల చైర్మన్ షేక్ మౌలా, నాయకులు షేక్ అబ్బు, సబుర్ఖాన్, ఫైజో విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యమకారుడికి డాక్టరేట్ రావడం జిల్లాకే గర్వకారణం

**- బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు**

ఆదిలాబాద్, ప్రభాతవార్త

తలమడుగు మండలంలోని రుయ్యాడి గ్రామానికి చెందిన ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమ నేత ఓయూ జేఏసీ అధ్యక్షులు ఎల్చల దత్తాత్రేయకు ఓయూ డాక్టరేట్ రావడం మా జిల్లాకే గర్వకారణమని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. శుక్రవారం ఆయనను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట వెంకటేష్,తాంసి ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గోక జీవన్‌రెడ్డి, దేవాపూర్ సర్పంచ్ అబ్దుల్లా పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఒక బ్రహ్మ ఖడ్గం

- డాక్టర్ విశారదన్ మహరాజ్

ఆదిలాబాద్, ప్రభాతవార్త

మా హక్కులను ఎవరు కాలరాయడానికి వీల్లేదు.. ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రజలకు కోసం రాజ్యాంగంలో ఉన్న విధంగా ఫలాలు అందించాలని, కానీ అలా అందించకుండా రాజకీయ నాయకులు వాళ్ల సొంత లాభాల కోసం చూస్తున్నారని విశారదన్ మహరాజ్ మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో మూడు కోట్ల మంది బీసీ,ఎస్సీ,ఎస్టీల రాజ్యస్థాపనకై 10 వేల కిలో మీటర్ల పాదయాత్రలో భాగంగా శుక్రవారం తలమడుగు మండలంలో అడుగు పెట్టారు.సాయంత్రం మండలంలోని దేవాపూర్ మీదుగా కజ్జర్లలో ప్రవేశించారు. అనంతరం శిలాఫలకాన్ని మహారాజుల కాలనీ బోర్డును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు అగ్గిమల్ల గణేష్ మహారాజ్, రాష్ట్ర కార్యదర్శి లక్ష్మణ్, జిల్లా అధ్యక్షులు వెంకటేష్ మహరాజ్, మండల అధ్యక్షులు రామచందర్, ఎంపీటీసీ గోదావరి కమలాకర్, సంఘం నాయకులు పాల్గొన్నారు.

## వజ్రోత్సవాల సందర్బంగా వాలీబాల్ పోటీలు

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త

75 వసంతాల స్వాతంత్ర్యం పూర్తి చేసుకుంటున్న సందర్భంగా నిర్వహిస్తున్న వజ్రోత్స వాల కార్యక్రమంలో వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు పట్టణ సీఐ రాణాప్రతాప్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలను శనివారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు వాలీబాల్ పోటీల్లో పాల్గొనడానికి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పాల్గొనాలని పేర్కొన్నారు. అదే విధంగా మరింత సమాచారం కోసం 7901164469, 9866267955 నెంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

## ఆహారభద్రత కార్డుకు ఆరోగ్యశ్రీ సేవలు

ఆసిఫాబాద్,ప్రభాతవార్త

ఆహారభద్రత కార్డులు,ఫుడ్‌సెక్యూరిటి కార్డు కల్గి ఉన్న లబ్దిదారులు ఆయుస్మాన్ భారత్–ఆరోగ్యశ్రీ సేవలు వర్తింప చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా కోఆర్డినేటర్ వినిత్‌రెడ్డి ఒక ప్రకనటలో తెలిపారు. ఆరోగ్య శ్రీ సేవలను పొందడానికి ఇప్పటి వరకు కేవలం ఆరోగ్య శ్రీ పాత రేషన్ కార్డులు కలిగి ఉన్న వారికి మాత్రమే ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సేవలను పొందే అవకాశం ఉండేదని గుర్తు చేశారు. దీంతో ఉచిత వైద్య సేవలను పొందేందుకు ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొవల్సి వస్తుందని తెలిపారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి సమస్యలు తలెత్తకుండా ఆహారభద్రత కార్డు ద్వారా యుస్మాన్ భారత్, ఆరోగ్య శ్రీ సేవలు పొందేందుకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తు ఆరోగ్య శ్రీ ట్రస్టు ద్వారా ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈ ఆదేశాలు తక్షణమే అమలులోకి వస్తాయని, ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఘనంగా రక్షాబంధన్ వేడుకలు





**కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త**

కాగజ్‌నగర్ మండల వ్యాప్తంగా శుక్రవారం రక్షాబంధన్ వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. అక్కా చెల్లెలు, అన్నదమ్ముళ్ల ప్రేమానురాగాలకు ప్రతీకగా నిలిచి వారి మధ్య బంధం కలకాలం నిలబడాలనే ఈ పండుగను జరుపుకుంటారు. అక్కాచెల్లెళ్లు అన్నదమ్ములకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించి అనురాగాన్ని చాటుకున్నారు. తమ సోదరుడు ఎప్పుడూ ఉన్నత స్థితిలో ఉండాలని సోదరీమణులు దీవిస్తే... తమ అక్కాచెల్లెళ్లకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని అన్నదమ్ములు అభయమించారు. రాఖీ పండుగ సందర్భంగా మార్కెట్‌లోని స్వీట్ల, రాఖీ దుకాణాలు జనంతో కిటకిటలాడాయి. రాఖీ పండుగను పురస్కరంచుకుని ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు.

* కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడ గ్రామ పంచాయతీలో శుక్రవారం రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి మహిళలు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు సీఎం కేసీఆర్ చిత్రపటానికి రాఖీ కట్టినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆత్రం సంజీవ్, మండల కోఆప్షన్ సభ్యులు మహబూబ్‌ఖాన్, మాజీ ఎంపిటిసి నికూరె నాగేందర్, గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకే అశోక్, సీఏ తిరుపతి, మహిళా సభ్యులు నిక్కురే తానుబాయ్, వసాకే సోంబాయి, వసాకే కమల, టీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### కేసీఆర్ చిత్రపటానికి రాఖీ కట్టిన మహిళలు

**కాగజ్‌నగర్,ప్రభాతవార్త**

కాగజ్‌నగర్ పట్టణంలోని రాజీవ్‌గాంధీ చౌరస్తాలో శుక్రవారం మహిళలు కేసీఆర్ చిత్రపటానికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఉద్యమకాలం నుండి మహిళలకు అండగా ఉంటు వారి సామాజిక భద్రతకు అత్యధిక ప్రధాన్యత ఇస్తున్నారని, మహిళల సంక్షేమం కోసం నిరంతరం కృషిచేస్తున్నారని దీనిలో భాగంగానే ఒంటరి, వితంతు మహిళలకు పెన్షన్‌లు ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. టీఆర్ఎస్ పార్టీ కార్యవర్గ అధ్యక్షుడు, రాష్ట్ర మంత్రి కేటిఆర్ పిలుపు మేరకు సీఎం చిత్రపటానికి రాఖీ కట్టినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

**జైనూర్,ప్రభాతవార్త**

జాతీయ సమాఖ్య 75వ స్వాతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటిఆర్ పిలుపు మేరకు శుక్రవారం రాఖీ పండుగ సందర్భంగా టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళలు ఎంపిడీఓ కార్యాలయంలో ముఖ్యమంత్రి కేసిఆర్ చితప్రటానికి రాఖీలు కట్టారు. కేసిఆర్ ఆడపడుచులకు పెద్దన్న అని ఆఆయన ఎప్పుడు చల్లగా ఉండాలని అన్నారు. అనంతరం ఎంపిపి తిరుమల విశ్వనాథ్ , సర్పంచ్ పార్వతి లక్ష్మణ మహిళ నాయకులు మోతు బాయి,స్వరూప, టీఆర్ఎస్ మహిళా శ్రేణులు, టీఆర్ఎస్ నాయకులకు రాఖీలు కట్టారు. రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. రాఖీ పండుగ పర్వదినంను పురస్కరించుకుని మండల కేంద్రంలోని బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల, కేరళ గ్రామర్ పాఠశాలలో రాఖీ పండుగ వేడుకలు నిర్వహించారు. ఆయా పాఠశాలలోని విద్యార్థినిలు విద్యారులకు కార్యక్రమానికి వచ్చిన వక్తలకు రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ కనక యాదవ్‌రావు, ఎంపిపి తిరుమల విశ్వనాథ్, వైస్ ఎంపిపి లక్ష్మణ్ యాదవ్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఇంతియాజ్ లాలా, సహకార చైర్మన్ కొడప హన్ను పటేల్, జంగాం సర్పంచ్ శ్యామ్‌రావు, బాలికల ఆశ్రమ పాఠశాల ప్రదానోపాధ్యాయులు మండాడి సోనేరావు, కేరళ పాఠశాల కరస్పాండెంట్ జమీల్‌ఖాన్, ఎంపిడిఓ ప్రభుదయ, తహాసీల్దార్ సాయన్న, ఈజీఏపీసిఓ నగేష్, నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.





# మహిళల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త**

రాష్ట్రంలోని మహిళల కోసం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలను సీఎం కేసిఆర్ అమలు చేస్తున్నారని జడ్పి చైర్‌పర్సన్ కోవలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో టీఆర్ఎస్ పార్టీ కార్యవర్గ అధ్యక్షుడు, రాష్ట్ర మంత్రి కేటిఆర్ పిలుపు మేరకు సీఎం చిత్రపటానికి రాఖీ కట్టినట్లు ఆమె తెలిపారు. అదే విధంగా ఉద్యమకాలం నుండి మహిళలకు అండగా ఉంటు వారి సామాజిక భద్రతకు అత్యధిక ప్రధాన్యత ఇస్తున్నారని, వారి సంక్షేమం కోసం నిరంతరం కృషిచేస్తున్నారని దీనిలో భాగంగానే ఒంటరి, వితంతు మహిళలకు పెన్షన్‌లు ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. అనంతరం జడ్పి చైర్మన్ నివాసానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఆత్రం సక్కుకు రాఖీ కట్టి మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ గాదివేని మల్లేష్, సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్, టీఆర్ఎస్ నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.





కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**కాగజ్‌నగర్,ప్రభాతవార్త**

కాగజ్‌నగర్ పట్టణంలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ ఇమ్రాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 2 గంటల నుండి మధ్యాహ్నం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని దీనికి వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## పిజిటి సోషల్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త**

కాగజ్‌నగర్ మడలంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్సియల్ కాగజ్‌నగర్ బాలురు-2లో గల పిజిటి సోషల్ ఆంగ్ల మాధ్యమంలో బోధించుట కొరకు ఖాళీగా ఉన్న భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఎంఎ జబ్బార్ తెలిపారు. సంబంధిత సబ్జెక్టులో పోస్టు గ్రాడ్యూవేషన్ మరియు బీఈడి చేసి ఉండాలని, ఆంగ్ల మాధ్యమం వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ నెల 17లోగా సంబంధిత దరకాస్తులను తెలంగాణ మైనార్టీ రెసిడెన్సియల్ స్కూల్ కాగజ్‌నగర్ బాలుర-2 గన్నారంలో సమర్పించాలని ప్రిన్సిపల్ ఎంఎ జబ్బార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో మహార్యాలీ

**కాగజ్‌గర్‌టౌన్,ప్రభాతవార్త**

75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాలను పురస్కరించుకుని కుమ్రం భీం జిల్లా ఎస్పి సురేష్ కుమార్ ఆదేశాల మేరకు నేడు కాగజ్‌నగర్ పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక లారీ చౌరస్తా నుండి ఎస్పీయం క్రీడా మైదానం వరకు మహార్యాలీ నిర్వహించనున్నట్లు టౌన్ సీఐ రవీందర్ తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం వివిధశాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ శనివారం నిర్వహించనున్న మహార్యాలీలో ప్రతీ ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అన్ని వార్డుల నుండి ప్రజలు స్వచ్ఛందగా ర్యాలీగా బయల్దేరి లారీ చౌరస్తా వరకు చేరుకుని అక్కడి నుండి ఎస్పీయం క్రీడామైదానం వరకు చేరుకుని 3 వేల త్రివర్ణ రంగుల బెలూన్‌లను ఎగరవేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రమోద్‌కుమార్, మున్సిపల్ కమీషనర్ అంజయ్య, ఎంపిడిఓ శ్రీనివాస్, ఎంఈఓ బిక్షపతి, టౌన్ ఎస్ఐ సాగర్, పాఠశాల ప్రిన్సిపల్, కరెస్పాండెంట్‌లు పాల్గొన్నారు.



## వజ్రోత్సవ వేడుకల్లో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలి

**ఆసిఫాబాద్,ప్రభాతవార్త**

భావితరాల వారికి స్ఫూర్తినిచ్చేలా వినూత్న ప్రక్రియలో కొనసాగుతున్న వజ్రోత్సవ వేడుకల్లో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పి సురేష్‌కుమార్ పిలుపు నిచ్చారు. శనివారం ఉదయం 11 గంటలకు నిర్వహించే వజ్రోత్సవ ర్యాలీలో విద్యార్థులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు,వ్యాపారులు ఇతర సంఘాల సభ్యులు పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు. ఈ ర్యాలీ జిల్లా కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ వసతి గృహం నుండి ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ ర్యాలీలో జాతీయ పతాకంతో ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

# ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు





**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో రాఖీ పౌర్ణమి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అన్న,తమ్ముళ్లకు రాఖీలు కట్టి శుభాకంక్షాలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతికి అంగన్‌వాడి టిచర్లు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. కేజిబివి ఇంటర్ విద్యార్థినిలు కలెక్టర్‌కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్‌కు అంగన్‌వాడి టీచర్లు, కేజిబివి ఇంటర్ విద్యార్థిని రాఖీలు కట్టారు. కలెక్టర్ విద్యార్థిని యెగ క్షేమాలు అడిగి తెలసుకున్నారు. హస్టల్‌లో భోజనం వసతుల గురించి, చదువు వంటి సౌకర్యాలపై అడిగి తెలసుకున్నారు. బాగా చదువుకోని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మిరాజం, జిల్లా పౌరసంబంధాల అధికారి మామిండ్ల దశరథం తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సమైక్యతను చాటుకునేలా రక్షాబంధన్

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** వజ్రోత్సవాలలో భాగంగా జాతీయ సమైక్యత రక్షాబాంధన్ ఘనంగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ అన్నారు. జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాలలో చదువుతున్న చిన్నారులు శుక్రవారం రాఖీ పౌర్ణమి సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్ లక్ష్మినారాయనలను కలెక్టరేట్‌లోని వారి ఛాంబర్‌లో కలిసి రాఖీ కట్టారు. రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని జిల్లా ప్రజలకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలలో భాగంగా ప్రతీ గ్రామంలో గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జాతీయ సమైక్యత రక్షబాంధన్ పేరిట ప్రత్యేక రాఖీ వేడుకలు నిర్వహిస్తున్నామని, స్థానిక సిటీ కేబుల్ ఛానల్‌లో దేశ స్వాతంత్రం స్ఫూర్తిని వివరించే విధంగా లఘు చిత్రాలను ప్రదర్శిస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. చిన్న పిల్లల దశ నుంచి దేశ భక్తి భావం, అనుబంధాల విలువలు తెలియజేయాలని, ఆ దిశగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కీషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిడిపివో కవిత, చిన్నారులు, సిబ్బంది ఉన్నారు.

## జాతీయ సమైక్యతను చాటకునేలా రక్షాబంధన్

**- వృద్దుల వికలాంగుల సంక్షేమం ప్రభుత్వ బాధ్యత**

**- జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్**



**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** దేశంలో సోదర, సోదరీమణులు ప్రేమకు ప్రతీకగా జరుపుకునే రక్షాబంధన్‌ను జాతీయ సమైక్యతను చాటుకునేలా నిర్వహించుకోవడం జరుగుతుందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. శుక్రవారం మహిళా శిశు వికలాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ , డిఆర్‌డిఏ ఆద్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఓల్డ్ ఏజ్ హోమ్, బస్టాండ్, జిల్లా కారాగారంలో నిర్వహించిన జాతీయ సమైక్యత రక్షాబందన్



వేడుకలలో ఆమె అతిథిగా పాల్గొన్నారు. ఈ సంధర్బంగా ఆమె మాట్లాడుతూ వజ్రోత్సవాలలో భాగంగా ఆప్యాయత, అనురాగాలకు ప్రతీకగా రాఖీ పండగను ఘనంగా నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. అనాధ వృద్దులకు పండ్లను పంపిణీ చేసి జిల్లా జైలులో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఖైదీలు కారాగారం నుంచి విడుదలైన తర్వాత సత్రృవర్తనతో సమాజంలో కలిసిపోయి ఉన్నత జీవితం గడపాలన్నారు. బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రమాదాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిభందనలను పాటించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వి.పద్మావతి, డిఆర్‌డీవో శ్రీలత, డిఎంహెచ్‌వో డాక్టర్ జువేరియా, కరీంనగర్ జైలు సూపరిండెంట్ సమ్మయ్య, సిడిపివోలు సబితాకుమారి, కస్తూరి, ఉమారాణి, అంగన్‌వాడీ టీచర్లు తదితరులున్నారు.

# మంత్రి కొప్పుల ఈశ్వర్ కు రాఖీలు కట్టిన బ్రహ్మకుమారీలు

**- మౌంట్ అబూలో సెప్టెంబరులో జరిగే అంతర్జాతీయ సదస్సుకు ఆహ్వానం**

**జగిత్యాల బ్యూరో ప్రబాతవార్త:** రాఖీ పౌర్ణమి సందర్భంగా సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ కు బ్రహ్మకుమారీలు రాఖీ కట్టారు. ఈ సందర్భంగా వారు మంత్రికి మిఠాయిలు పంచారు. తమ సంస్థ ప్రధాన కార్యాలయం ఉన్న రాజస్థాన్ లోని మౌంట్ అబూలో సెప్టెంబరులో జరిగే అంతర్జాతీయ సదస్సుకు హాజరు కావలసిందిగా వారు మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్, ప్రతినిధులు వంశీ, మాధవి తదితరులు పాల్గొన్నారు.



## సీఎం కేసీఆర్ విగ్రహానికి రాఖీ కట్టిన ఎంపిపి వినీత

**- కొండాపూర్‌లో అభిమాని ఏర్పాటుచేసుకున్న విగ్రహం**



**చిగురుమామిడి, ప్రభాతవార్త:** రక్షా బంధన్ రాఖీ పండుగ సందర్భంగా చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామంలో బత్తుల వెంకటేష్ అనే సీఎం కేసీఆర్ అభిమాని తన ఇంటి ముందు ఏర్పాటుచేసుకున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ విగ్రహం వద్ద శుక్రవారం రోజున టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాఖీ పండుగ సంబరాలు వైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని మహిళా సంక్షేమ సారధి సీఎం కేసీఆర్ విగ్రహం చేతికి రాఖీని కట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం వీరు మాట్లాడుతూ మహిళా సాధికారతకు పెద్ద పీఠవేసిన సీఎం కేసీఆర్ షీటీమ్స్ ద్వారా మహిళలకు రక్షణ, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ఒంటరి మహిళలకు, వితంతువులకు, వృద్ధ మహిళలకు, బీడీ కార్మికులకు ఫించన్‌లు అందించి మహిళల్లో తగు ఆర్థిక భరోసాను అందిస్తున్న సీఎం కేసీఆర్‌కు మహిళా లోకం రుణపడి ఉంటుందని ఎంపిపి అన్నారు. అనంతరం కొండాపూర్ గ్రామ సర్పంచ్ పెద్దపల్లి భవాని, రేకొండ సర్పంచ్ పిట్టల రజితలు సీఎం విగ్రహానికి రాఖీ కట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, సింగిల్‌విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, వైస్ ఎంపిపి బేతి రాజిరెడ్డి, నాయకులు కొత్త శ్రీనివాస్‌రెడ్డి, మంకు శ్రీనివాస్‌రెడ్డి, బెజ్జంకి రాంబాబు, తాళ్ళపెల్లి సంపత్, బోయిని రమేష్, కత్తుల రమేష్, ముస్కుల అవినాష్‌రెడ్డి, బొట్ల రవీందర్, తోట శ్రీనివాస్, దేశిని రాజయ్య, పిట్టల శ్రీనివాస్ మహిళా నాయకులు సరవ్వ, బాలవ్వ, కనుకవ్వ, పుష్పలత, స్వప్న, దేవేంద్ర, స్నిగ్ధ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యనందించేందుకే కెసిఆర్ చర్యలు

**- మంత్రి గంగుల కమలాకర్**



**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త** వెనుకబడిన కులాలకు చెందిన విధ్యార్థులకు నాణ్యమైన విద్యనందించేందుకు సీఎం కెసిఆర్ చర్యలు తీసుకుంటున్నారని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్‌లోని మహాత్మా జ్యోతిభా పూలే బాలికల పాఠశాలలో రాఖీ పండుగ వేడుకలు నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఒక్కో విధ్యార్థికి సంవత్సరానికి 1.25 లక్షల రూపాయల వెచ్చిస్తున్నారని, ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని సిఎం కెసిఆర్ ఆకాంక్షాలకు అనుగుణంగా ఉన్నత శిక్షరాలకు చేరుకోవాలన్నారు. అనంతరం ప పాఠశాలలో నెలకొన్న సమస్యలపై ఆరా తీశారు. బోజనం, చదువులపై తెలుసుకున్నారు. తమకు ఆడుకునేందుకు స్పోర్ట్స్ గ్రౌండ్ కావాలని విధ్యార్థినిలు మంత్రి గంగులకు విజ్ఞప్తి చేయగా త్వరలోనే గ్రౌండ్ అందుబాటులోకి తీసుకువస్తామంటూ హామీ ఇచ్చారు. ఈ సంధర్భంగా మంత్రి మాట్లాడుతూ తాను కూడా వెనుకబడిన కులాలకు చెందిన నిరుపేద కుంటుంబం నుంచి వచ్చానని చెప్పుకొచ్చారు. ఆ సమయంలో పాలించిన సీఎంలకు నిరుపేదలకు చదువు చెప్పించాలనే ఆలోచన రాలేదన్నారు. ఇప్పుడు గురకుల పాఠశాలల్లో చదువుకుంటున్న బిడ్డలు ఇంగ్లీష్ మ్లాడడం చూసి కూలీ పనిచేసుకునే తండ్రి మురిసిపోతున్నాడన్నారు. అనంతరం మంత్రి గంగులకు విధ్యార్థినిలు రాఖీలు కట్టారు.

## ఫ్రీడం రన్‌లో ప్రతి ఒక్కరూ పాల్గొనండి

**- అదనపు కలెక్టర్ జివి శ్యామ్ ప్రసాద్‌లాల్**



**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహిస్తున్న ఫ్రీడమ్ ర్యాలీలో ఉద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొనాలని జిల్లా అదనపు కలెక్టర్ జివి శ్యామ్ ప్రసాద్‌లాల్ అన్నారు. అలనాటి అమరవీరుల ఆత్మార్పణలను, బలిదానాలను స్మరిస్తూ శనివారం ఆగస్టు ఉదయం 9 గంటలకు అంబేద్కర్ స్టేడియం నుంచి టవర్ సర్కిల్ వరకు ఫ్రీడం ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. విధ్యార్థులు, ఉద్యోగులు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి క్యాడెట్స్, స్కౌట్స్ అండ్ గైడ్స్ భారీ సంఖ్యలో జాతీయ పతాకం , ప్లకార్డ్సు లతో పెద్ద ఎత్తున ఈ ఫ్రీడమ్ ర్యాలీలో పాల్గొని కార్యక్రమం విజయంతం చేయాలని పిలుపునిచ్చారు.